

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 6 అక్టోబర్ 2023 16 పేజీలు


# నేడు జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన



2 లో..

హన్మకొండ ప్రతినిధి, ప్రభాతవార్త

రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జిల్లాలో నేడు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో సంబంధితశాఖ అధికారులు పక్కగా ఏర్పాట్లను చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, మున్సిపల్, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ నుండి నేరుగా ఆర్ట్స్ కాలేజ్‌కి చేరుకుంటారని అన్నారు. అనంతరం జిల్లాలో లష్కర్ బజారులోని ఇంగ్లీస్ మీడియం పాఠశాలలో అల్పాహారం ప్రారంభంతో పాటుమంత్రి కేటీఆర్ పర్యటన ప్రారంభం అవుతుందని అన్నారు. ఐటీ టవర్‌కి శంకుస్థాపన, బంధం చెరువు వద్ద 15ఎంఎల్‌డి ఎస్‌టిపి ప్రారంభోత్సవం, ఆర్‌టిసి బస్ స్టాండ్‌కి భూమి పూజ, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, వివిధ జంక్షన్, పోలీస్ భరోసా కేంద్రం, డిజిటల్‌లైబ్రరీ, కేసీఆర్ భవన ప్రారంభోత్సవంతో పాటు బహిరంగసభలో పాల్గొంటారని తెలిపారు.

## కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



హన్మకొండ, ప్రభాతవార్త

అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేసి మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.గురువారం జిల్లా ఉన్నత అధికారులతో బాలసముద్రం మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

16లో.




# మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

హన్మకొండ,ప్రభాతవార్త

మెప్మా ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా మహిళా సంఘాల ఆతీ మ్రయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడారు.సమాజ అభివృద్ధిలో మహిళల యొక్క పాత్ర కీలకమైందని అన్నారు. అలాంటి మహిళలు అంతా సంఘటితంగా మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకుని డ్వాక్రా గ్రూపులుగా మారి సంక్షేమం,అభివృద్ధిలో ప్రగతి సాధిస్తున్నారని అన్నారు.అలాంటి మహిళా సంఘాలకు రిసోర్స్ పర్సన్స్‌గా పని చేసినటువంటి వారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో



ఎటువంటి గౌరవం లేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముందుగా వారికి రూ.4 వేలనను ఆ తర్వాత రూ.2వేలన పెంచి రూ.6వేలకు చేసినటువంటి ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. ప్రతి ఒక్క ఇంటి అభివృద్ధిలో మహిళల యొక్క పాత్ర కీలకమన్నారు. అలాంటి వారికిప్రభుత్వం తరుపున నా యొక్క సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.వారికి ఎప్పుడూ కూడా ఉండగా ఉంటానని తెలిపారు. కార్య క్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ బద్రు ,టిపి ఆర్వో రాజేష్, డీఎంసి రజిత, రాణి, ఎడిఎంసిలు సతీష్,వెంకట్, టీఎంసీలు రమేష్,సివోఎస్‌లు రమా, నాగరాజులతో పాటు 140మంది ఆర్పీలు పాల్గొన్నారు.

# మహిళా సమస్వయ సమితి భవన నిర్మాణంలో భూమి పూజలు

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం యందు ద్వారకపేట్ రోడ్డు ఎసిపి కార్యాలయం పక్కన మహిళా సమన్వయ సమితి కార్యాలయ స్థలంలో అధ్యక్షురాలు చిలువేరు రజిని భారతి ఆధ్వర్యంలో భవన నిర్మాణ ఏర్పాట్లపై ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భూమి పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 1990 సంవత్సరంలో పది రూపాయల పొదుపుతో నర్సంపేటలో మహిళలను అంచలంచలుగా ఎదిగిన అభివృద్ధిని అభినందించారు.ప్రభుత్వం నుండి తమ కృషితో 20 లక్షల నిధులను ప్రభుత్వంచే మంజూరు చేయించి తదుపరి అభివృద్ధి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మహిళ సమన్వయ సమితి అధ్యక్షురాలు చిలువేరు రజనీభారతి, కార్యదర్శి గొర్రె రాధ, గౌరవ అధ్యక్షురాలు పేరుక కరుణ, ఎస్‌కె కాజాబి, వడ్లకొండ స్వరూప, ఆడెపు రమా, బొట్ల సరోజన, గాదె శైలజ, వాసంకరణ, మండల కాతమ్మ,



దాసరి రమ, గుర్రం అరుణ, గుడిపూడి అరుణ, నాడెం ఇందిరా, సుంకరనేని జానకి, తక్కెళ్లపల్లి ఉమా, సుందరగిరి పుష్పలీల, వజీనపెల్లి శారద, వేముల గౌరమ్మ, ఎస్‌కె వహీదా, వేల్పుల శ్రీలత, దార్ల చంద్రమ్మ, దార్ల రమాదేవి, నాయన సునీత, ఒర్సు అంజలి, తాబేటి భారతమ్మ, చింతకింది సుజాత, ముల్కల ఇందిరా, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు, ఆర్పిలు,పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలి

నల్లబెల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త



పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు ఆరోగ్య ఉప కేంద్రాలు తదితర ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలలో క్రమం తప్పకుండా పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని డీఎల్పిఓ వెంకటేశ్వర్లు ఆదేశించారు.గురువారం మండలంలోని శనిగరం రాంపూర్ గ్రామాలలో ఆయన పర్యటించారు.అనంతరం రికార్డులను తనిఖీ చేసి పల్లె ప్రగతి పనులపై పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ నర్సరీల పెంపకం పల్లె ప్రగతి వనాలను పరిశీలించి వాటి నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా చూడాలని పేర్కొన్నారు.జనాభా చాలా మధ్య బురద గుంతలు లేకుండా చేయడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు జ్యోతిక, రంజిత్ మల్టిపర్సస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజారాంపెల్లిలో ఘనంగా కాకా జయంతి వేడుకలు

ఎండపల్లి,ప్రభాతవార్త :

ఎండపల్లి మండలం రాజారాంపెల్లి గ్రామంలో బిజెపి జగిత్యాల జిల్లా ఉపాధ్యాక్షులు,రాజారాంపెల్లి ఎంపిటిసి గాజుల మల్లేశం ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి,పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం వెంకటస్వామి పెట్టించారని,ఆ తర్వాత పార్లమెంట్‌లో బిల్లుపెట్టి పాస్ చేయించే వరకు కాక ఉద్యమం ఆగలేదని తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలా అలుపెరగకుండా పోరాటం చేశారని మల్లేశం పేర్కొన్నారు.

## ట్రాక్టర్ యాజమాన్యం సంఘం కమిటీ ఎన్నిక

ఖానాపురం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ట్రాక్టర్ యాజమాన్య కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా తక్కళ్లపెల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా వల్లెపు శ్రీను, క్యాషియర్‌గా ఎండ్ల భిక్షం రెడ్డి, కమిటీ సభ్యులు సిరిపోతుల వీరస్వామి, భోగి సురేష్, నామల రవి, వరంగంటి దేవేందర్, కుందనపెల్లి వీరన్నా, ఎండి మొహిద్దీన్, గౌరవ సభ్యులుగా శాఖమూరి హరిబాబు, ఎడ్ల జన్మోహన్ రెడ్డి, బొప్పిడి రంగారావు, పర్చూరి నరేంద్రలను ఎన్నుకోవడం జరిగింది.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నెక్కొండ, అక్టోబర్ 5, ప్రభాతవార్త

నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి మల్లిక్ యాదవ్ తీవ్ర అనారోగ్యంతో బుధవారం మరణించగా మల్లిక్ యాదవ్ పార్థీవ దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి అంతిమ యాత్రలో పాల్గొని ఘన నివాళి అర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి.ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, భక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, కర్నాటి పార్వతమ్మ, తిరుమాల్ బండి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన

హన్మకొండ ప్రతినిధి, ప్రభాతవార్త



రాష్ట్ర మున్సిపల్,ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జిల్లాలో నేడు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో సంబంధితశాఖ అధికారులు పక్కగా ఏర్పాట్లను చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్,రెవెన్యూ,ఆర్ అండ్ బి,కుడా,మున్సిపల్,తదితర శాఖల అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ నుండి నేరుగా ఆర్ట్స్ కాలేజ్‌కి చేరుకుంటారని అన్నారు.అనంతరం జిల్లాలో లష్కర్ బజారులోని ఇంగ్లీస్ మీడియం పాఠశాలలో అలా ్పహారం ప్రారంభంతో పాటు మంత్రి కేటీఆర్ పర్యటన ప్రారంభం అవుతుందని అన్నారు.ఐటీ టవర్‌కి శంకుస్థాపన, బంధం చెరువు వద్ద 15ఎంఎల్‌డి ఎస్‌టిపి ప్రారంభోత్సవం,ఆర్‌టిసి బస్ స్టాండ్‌కి భూమి పూజ,ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్,వివిధ జంక్షన్,పోలీస్ భరోసా కేంద్రం,డిజిటల్‌లైబ్రరీ,కేసీఆర్ భవన ప్రారంభోత్సవంతె పాటు బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.ప్రతి కార్యక్రమానికి సంబంధిత శాఖ అధికారి నోడల్ అధికారి నియమించామని తెలిపారు. సమావేశంలో జిడబ్ల్యూఎంసి మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాష,అదనపు కలెక్టర్ మహేందర్‌జీ,ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్ల,ఏసిపి బారీ,అదనపు కమిషనర్,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరికలు

హన్మకొండ,ప్రభాతవార్త



వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నుండి కాకతీయ యూనివర్సిటీకి చెందిన పూర్వ విద్యార్థులు కె.నవజీవన్ ఆధ్వర్యంలో 15మంది యువకులు బిజెపి పార్టీలో గురువారం హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు రావుపద్మ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.వారికి రావుపద్మ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.చేరిన వారిలో తిరుపతిఅశోక్, మోహన్,రామకృష్ణ, రాందాస్,అనిల్,తరుణ ్కుమార్,శివతదితరులు ఉన్నారు.కార ్యక్రమంలో జిల్లా నాయకులు తోపుచర్ల మధుసుదన్ కురిమిండ్ల సది ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

హన్మకొండ,ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ 48వ డివిజన్ దర్గా కాజిపేటకు చెందిన సుమారు 50మంది యువకులు హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి నాయిని రాజేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెరాస పాలనకు విసుగు చెందిప్రజలు రాబోయే ఎన్నికల్లో బుద్ది చెబుతారన్నారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అమర్,డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవిప్రసాద్,మట్టడ కుమార్,లావుద్య రవి,లెంకలపల్లి శ్రీనివాస్,వేణు,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధా..? అనుచరుల బంధా..?

**-పేద ప్రజలకు అందని దళిత బంధు -పేద ప్రజలను మోసం చేసిన ప్రజాప్రతినిధులు -అప్పుడు కాంగ్రెస్, ఇప్పుడు బీఆర్ఎస్ -కార్యకర్తల్ని పట్టించుకోని ఇరు పార్టీలు -నిరుపేదలకు అందని ద్రాక్షల మారిన ప్రభుత్వ పథకాలు -అర్హులైన నిరుపేదలకు రావలసిన దళిత బంధు పార్టీ అనుచరులకు సొంతం అవుతుంది -అనుచరులకు దళిత బంధు ఇచ్చేటప్పుడు దానికి దళిత బంధు అని పేరు ఎందుకు**

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన రెండో విడత దళిత బంధు కూడా నిరుపేదలకు అందని ద్రాక్షాల మారింది. తెలంగాణ దళితబంధు పథకం అనేది దళితుల సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పథకం. అర్హులైన దళితులకు ఈ పథకంలో భాగంగా కుటుంబానికి రూ.10లక్షలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయబడుతుంది. తమ అభివృద్ధిని తామే నిర్వచించుకునే దిశగా చైతన్యమై, ఉత్పత్తిలో భాగస్వాములైన నాడే దళితుల సాధికారతకు నిజమైన అర్థం లభిస్తుందన్న ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పథకానికి రూపకల్పన చేసింది. పరిశ్రమలను, ఉపాధిని, వ్యాపారాన్ని ఎంచుకుని దళిత సమాజం వ్యాపార వర్గంగా అభివృద్ధి చెందడం కోసం ఈ పథకం ఉపయోగపడుతుంది. 2021 ఆగస్టు 5న యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, వాసాలమర్రి గ్రామంలోని 76 దళిత కుటుంబాలకు రూ.7.60 కోట్ల నిధులను విడుదల చేయడం ద్వారా ఈ పథకం ప్రారంభించబడింది. దళితులని అభివృద్ధి పరచాలని సహుద్దేశంతో మొదలుపెట్టిన ఈ పథకం నేడు అదే నిరుపేద దళితులకు అందకుండా దండుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అనుచరులు, ములుగు జిల్లాలో మొదట విడుదల చేసిన దళిత బందును స్థానిక ఎమ్మెల్యే సరైన లబ్ధిదారున్ని ఎంపిక చేసి వారికి దళిత బంధు అమలు చెయ్యాలని బాధ్యతలు అప్పగించగా స్థానిక ఎమ్మెల్యే తన సొంత పార్టీ అనుచరులకు మాత్రమే దళిత బంధును ఇవ్వడం జరిగిందని పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువేత్తయి. కనీసం అదే పార్టీకి చెందిన ఒక అతి సామాన్య కార్యకర్తకి గాని, జిల్లాలో ఉండే ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి కానీ దళిత బంధు అమలు చేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. రెండో విడత దళిత బంధు ఎంపికలో కూడా నిరుపేద దళితులకు నిరాశే మిగిలింది. పైరవికారుల పైరవీలకు తలవొగ్గి అధికార భారాస పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం దళిత బంధు ఎంపికలో నిరుపేద దళితున్ని విస్మరించింది. రాష్ట్రంలో అధికారంఒల ఉండి ప్రజల్ని పరిపాలిస్తూ ప్రజలకు సమాన న్యాయం చేయాల్సిన అధికార భారాస పార్టీ కూడా పేద ప్రజల్ని మోసానికి గురిచేసింది. మొదటి విడతలో ప్రతిపక్ష పార్టీ చేసిన మోసానికి గురైన దళిత ప్రజలు నేడు ప్రజలందరికీ న్యాయం చేయాల్సిన అధికార భారాస పార్టీ చేసిన అన్యాయాన్ని చూసిన దళిత పేద ప్రజలు అధికార పార్టీపై మండిపడుతున్నారు. ఈసారి అధికార పార్టీకి ఎన్నికల సమయంలో ఓట్లు వెయ్యబోమని బాహాటంగానే గొంతిత్తుతున్నారు. న్యాయం చేస్తారని ప్రజలు నమ్మి ఎన్నుకున్న ప్రజాప్రతినిధులే నేడు ప్రభుత్వం నుండి విడుదలైన పథకాలు నిమ్మ ఎన్నుకున్న పేద ప్రజలకు అందించడంలో ప్రజాప్రతినిధులే పేద ప్రజల్ని మోసం చేయడం జరిగింది. దళిత బంధు విషంలో నిజమైన లబ్ధిదారులు ఈసారి అధికార పార్టీ ఎంపిక చేస్తున్నారు. మేము అర్హులం ఈసారి మాకు దళిత బందు వస్తుంది అని ఆశలు పెంచుకున్న దళిత పేద ప్రజల యొక్క ఆశలన్నీ ఆడియాలు పోసి, మేము ప్రతిపక్ష పార్టీ కంటే ఏమి తీసిపోలేదు అంటూ వీరు కూడా వారి సొంత పార్టీ అనుచరులనే దళిత బంధుకు ఎంపిక చేసి నమ్ముకున్న ప్రజలని గంగలో ముంచారు. ములుగు జిల్లా దళిత పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ, అధికార భారస పార్టీ దళిత బంధు ఎప్పుడు కలవు చేసిన న్యాయం ఏమిటో తెలియజేయాలని ప్రజలు కోరుతున్నారు. అసలు ఈ పథకం దళిత బంధ? అనుచరుల బంధ? పార్టీ అనుచరులకే దళితబంధు ఇచ్చుకునేటప్పుడు ఆ పథకంకు దళిత బంధు అని పేరు ఎందుకు పెట్టారు? దళితబంధు బదులు అనుచరుల బంధు అని పేరు పెట్టుకుని అనుచరులకు మాత్రమే ఇచ్చుకుంటే సరిపోతుంది కదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి దళిత బంధు ఎంపిక విషయంలో తప్పును సరిదిద్దుకొని మరల సర్వేలు నిర్వహించి, సరైన లబ్ధిదారుని ఎంపిక చేసి వారికి దళిత బంధు మంజూరు చేయాలని దళిత పేద ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల అధికార పార్టీకి ఫ్యూచర్ ఉండబోదని వచ్చే ఎన్నికల్లో నిరాశ మిగిలి ఓటమిని చవిచూస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న దళిత పేద ప్రజలు.

# పిల్లలు లోప పోషణకు గురికాకుండా చూసుకోవాలి

**-మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక**

**మహముత్తారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు లోప పోషణకు గురికాకుండా ఉండేందుకు తీసుకునే ఆహార పదార్థాలలో మార్పులు చేసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు ఐరన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. ఆయా అంగన్‌వాడీ కేంద్రాలలో అక్షరభాస్యసం, అన్నప్రాసన, శ్రీమంతాలు, హ్యాండ్‌వాష్, ప్రేయర్ తదితర కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఐలెడ్డి జయప్రద, స్వప్న, భానుమతి, శ్యామల, రాజేశ్వరి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పథకం పనులు ఎంపిక చేయాలి

**-ఉపాధిహామీ పనులు గుర్తింపు చేయాలి**

**దుగ్గొండి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పనులు ఎంపిక చేయాలని ఏపిడి మసుమతి అన్నారు. మండలంలోని మైసంపల్లి గ్రామంలో గురువారం 2024-2025 ఉపాధి హామి పనుల



సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి సిబ్బంది గ్రామాల్లో ప్రణాళిక ప్రకారం పనులు చేయాలని అన్నారు. వలసలు నివారించి ఉపాధి హామి పనుల్లో కూలీలుగా పనులు చేయాలన్నారు. అనంతరం మామిడి తోటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ శ్రీనివాస్, టిఏ రాజు, ఎఫ్ఏ కవిత, సుమలత, శారద, రవి, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రెండు ఇళ్ళల్లో చోరీ



**వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 05, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో భుధవారం రాత్రి రెండు ఇళ్ళల్లో చోరీకి పాల్పడి దొంగలు హల్‌చల్ చేశారు నిద్రిస్తున్న సమయంలో తలుపులు పగలుకొట్టి ఇళ్ళల్లోకి ప్రవేశించిన దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు మండల కేంద్రానికి చెందిన చిట్టెం వాసు ఇంటికి ఉన్న కిటికీ ఊసలు వంచి లోనకి వచ్చి బీరువాలో ఉన్న నగదు, బాంగారం దొంగలించారు అలాగే జక్కులవారి వీదికి చెందిన మడుగూరి సుధకర్‌కి చెందిన ఇంట్లో కూడా చోరికి పాల్పడ్డారు రెండు ఇళ్ళల్లో చోరి చెసిన దోంలు ఇంట్లో ఉన్న వస్తువులను చిందర వందరగా పడేశారు. సుధకర్‌కి చెంఇన కుటుంబం వారి పనుల నిమిత్తం ఊరు వెళ్ళడంతో అక్కడ ఏం వస్తువులు పోయాయి అనేది ఇంకా తెలియరాలేదు. విషయాన్ని పోలీసులకి తెలియజేయడంతో ఎస్సై అశోక్ సంఘటన జరిగిర ఇళ్ళను పరిశీలించారు ఈరెండు చోరిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈమద్యకాలంలో ఈప్రాతంలో ఎటువంటి చోరీలు లేకపోడం ప్రశాంతంగా ఉన్నా గ్రామస్తులకి ఒకేరోజు రాత్రి రెండు ఇళ్ళల్లో దొంగలు చోరీకి పాల్పడంతో గ్రామస్తులు భయానికి గురి అవుతున్నారు పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేసి చోరీలకి పాల్పడేవారికి చెక్ పెట్టాలని కోరుకుంటున్నారు.

# నేడు మహముత్తారం రైతు వేదికలో క్రిషి మేళా కార్యక్రమం

**మహముత్తారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మహముత్తారం మండలకేంద్రంలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో రైతులకు నేడు శుక్రవారం నీతి అయోగ్ పథకంలో భాగంగా క్రిషి మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మహముత్తారం మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రైతులకు డ్రోన్ ద్వారా తెగులు పురుగు మందుల పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు. అలాగే రైతు సంఘాల ఏర్పాటు, వాటి ద్వారా వచ్చే సబ్సిడీలు, పిఎం కిసాన్ సందేహాలు, ఆయిల్ ఫామ్ పంటపై సందేహాలు, రుణమాఫీపై సందేహాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి సతీష్ కోరారు.

# బిఎస్పీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్‌గా అట్టెం రమేష్ ముదిరాజ్

**మహముత్తారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మంథని నియోజకవర్గంలో బిఎస్పీ పార్టీ జెండాను ఎగుర వేయాలనే లక్ష్యంతో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గత రెండు రోజులుగా క్రితం బిఆర్ఎస్ పార్టీ నుండి బిఎస్పీలోకి వచ్చిన అట్టెం రమేష్ ముదిరాజ్‌కి మంథని నియోజకవర్గ బాధ్యతలు ఇచ్చినట్లు గురువారం ప్రకటనలో వెల్లడించారు. ఈసందర్భంగా అట్టెం రమేష్ మాట్లాడుతూ.. పదవి రావడానికి సహకరం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్‌కి, జిల్లా అధ్యక్షులకు, జిల్లా ఇంచార్జ్‌లకు, నియోజకవర్గ అధ్యక్షులు రామిళ్ల రాకేష్, జిల్లా కోశాధికారి కందుగుల రాజన్న, ఇంచార్జ్ జనగాం రవికి, అన్ని మండలాల బిఎస్పీ అధ్యక్షులకు, మహిళా విభాగం నాయకురాళ్లకు కృతజ్ఞతలు తెలిపారు.






# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**

**-గ్రామాల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు**

**కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు గాను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక తెలిపారు. గురువారం మండలంలోని గంగపురి, అంకుషాపూర్ గ్రామాలలో ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. బిపీ, షుగర్‌లను గుర్తించి వారికి మందులను పంపిణీ చేశారు. అలాగే గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి కాన్పు చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాచిన నీటిని వడబోసి తాగాలని, మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వకుండా చూసుకోవాలని తెలిపారు. శుక్రవారం ఫ్రైడేను డ్రై డే తప్పకుండా చేసుకోవాలని అలాగే ఎయిర్ కూలర్‌లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.



టైర్లు, కొబ్బరి బొండాలు ఇంటి చుట్టూ ఉండరాదని తెలిపారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, ఎంఎలహెచ్‌పి డాక్టర్ శ్రావణి, డాక్టర్ ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్ రాజు, ఏఎన్‌ఎం రజిత పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాకా

**-బిజేపి మండల అధ్యక్షుడు ముడితపెల్లి ప్రభాకర్**

**-మల్హర్‌లో ఘనంగా కాకా 94వ జయంతి వేడుకలు**

**-ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ**

**మల్హర్‌రావు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

కాకా వెంకటస్వామి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా మాస్ లీడర్‌గా జనం మదిలో చెరగని ముద్ర వేసుకున్నారని బిజేపి మండల పార్టీ అధ్యక్షులు ముడితెనపల్లి ప్రభాకర్ అన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చివరి వరకు పేదల అభ్యున్నతి కోసం అహర్నిషలు పరితపించిన రాజకీయ నాయకులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి అని అన్నారు. బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలకేంద్రమైన తాడిచర్లలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) 94వ జయంతి వేడుకలను



ఘనంగా నిర్వహించి స్వీర్గీయ వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు కాకా అని, కార్మిక చట్టాలపైన అనేక సంస్కరణలు తీసుకొచ్చి రాష్ట్ర ఏర్పాటు కోసం తొలి, మలి దశలో అనేక ఉద్యమాలు చేశారని కొనియాడారు. అనంతరం తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వారి వెంట బిజేపి మండల ప్రధాన కార్యదర్శి గీట్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాగం సతీష్ యాదవ్, నేరేడుకొమ్మ సుగుణాకర్ రావు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గంగాధరి సమ్మయ్య గౌడ్, మండల కార్యదర్శి ఊట్నూరి శ్రావణ్ కుమార్, బిజేపి నాయకులు అంగజాల సంజీవ్, మేడగాని సుదర్శన్, బందెల పోచయ్య, రావుల శ్రీనివాస్, గణేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందించాలి

**-ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**

**కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

అర్హులైన వారికే దళిత బంధు, బిసీ బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మీ పథకాలను అందించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కాటారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. లబ్దిదారుల ఎంపికలో అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులకు, బిఆర్ఎస్ కండువా కప్పుకున్న వారికి మాత్రమే ఈపథకాలు వచ్చాయని, నిరుపేదల నోట్లో మట్టికొట్టారని విమర్శించారు. ఇండ్లు ఉన్నవారికే గృహలక్ష్మీ ఇచ్చి ఇండ్లు లేని పేదలకు అన్యాయం చేశారని అన్నారు. మంథని నియోజకవర్గంలో లబ్దిదారుల ఎంపిక అధికారులు కాకుండా బిఆర్ఎస్ నాయకులు ఎంపిక చేస్తూ, పేద ప్రజానీకానికి అన్యాయం చేస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని అన్నారు. అర్హులైన వారికి పథకాలను అందజేయాలని వారు కోరారు. నిజమైన లబ్దిదారులకు పథకాలు అందని యెడల జరుగబోయే ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలోనే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఓడగొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రజా



సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అక్కల బాపు, బెల్లంకొండ పోచయ్య, పీక కిరణ్, ఇసునం మహేందర్, బొబ్బిలి రాజయ్య, ఆషాఢ రమేష్ పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాకా వెంకటస్వామి

**-మండలంలో ఘనంగా కాకా 94వ జయంతి వేడుకలు**

**మహముత్తారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాకా వెంకటస్వామి(గడ్డం) 94వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. మహముత్తారం మండలంలోని స్థంభంపల్లి(పిపి)లో కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేద విద్యార్థులకు పెన్నులు, స్వీట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బిజేపి ప్రధాన కార్యదర్శి పసుల శివ కుమార్, సర్పంచ్ జాడీ రాజయ్య, మాల మహనాడు రాష్ట్ర నాయకుడు మెరుగు పాపారావు, జంగిడి రాజేందర్, జాడీ వెంకటయ్య, కార్యదర్శి సంపత్, ఫీల్డ్ అసిస్టెంట్ ఖైరల్లా, స్కూల్ ఛైర్మన్ బౌతు రాజు, వార్డు సభ్యుడు లక్ష్మణ్, వినీత్, పసుల సమ్మయ్య, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ములుగుపల్లిలో సంకల్ప సప్త కార్యక్రమం




**మహముత్తారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని ములుగుపల్లిలో సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో సంకల్ప సప్త కార్యక్రమంలో భాగంగా మహిళలతో, పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సర్పంచ్ ఢిల్లీ వెళ్లి వచ్చిన సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, ప్రమీల, రాజసమ్మక్కలు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, వార్డు సభ్యులు కొర్రెళ్ల సమ్మయ్య, పెద్దల సువర్ణ,, ఏఎన్‌ఎం శారధ, విఓఏ పుష్పలత, ఐకెపి సీసీ కీర్తి రాంబాబు, డీలర్ నాజ్మ సుల్తానా, లక్ష్మణ్, మహిళలు, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# కాకా వెంకటస్వామి ఆశయాలను కొనసాగించాలి

**-కాటారంలో ఘనంగా కాకా 94వ జయంతి వేడుకలు**

**కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



కాకా వెంకటస్వామి ఆశయాలను కొనసాగించాలని బిజేపి నాయకులు అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని బిజేపి పార్టీ కార్యాలయంలో కాకా వెంకటస్వామి 94వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గడ్డం వెంకటస్వామి(కాకా) చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, జిల్లా యువమోర్చ ప్రధాన కార్యదర్శి పాగె రంజిత్, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గంట అంకయ్య, పూసాల రాజేంద్ర ప్రసాద్, జాడీ లక్ష్మణ్, ఉడుముల వెంకట్ రెడ్డి, కంకణాల మల్లారెడ్డి, బొంతల రవీందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు బోర్‌వెల్‌ల ఏర్పాటు

-టెంకాయ కొట్టి ప్రారంభించిన జక్కు రాకేష్



**కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

నీటి ఎద్దడి నివారణ కోసం బోర్‌వెల్‌లను ప్రారంభించడం జరుగుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ తెలిపారు. కాటారం మండలంలోని శంకరాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ, ట్యాంక్ పరిసర కాలనీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించి గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ స్థానిక ఎంపిటీసీ బండం రాజమణితో కలిసి టెంకాయ కొట్టి బోర్‌వెల్ పనులను ప్రారంభింపజేశారు. ఈకార్యక్రమంలో రేగులగూడెం ఎంపిటీసీ బండం రాజమణి-లక్ష్మీనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాలకు క్రీడా సామాగ్రి కేసిఆర్ కిట్ల పంపిణీ

**కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలోని రైతువేదిక వద్ద కాటారం సర్పంచ్ తోట రాధమ్మ అధ్యక్షతన క్రీడా ప్రాంగణాలకు క్రీడా సామాగ్రి కేసిఆర్ కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య హాజరై పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసీలు తోట జనార్ధన్, మహేష్ రవీందర్ రావు, బాసాని రవి, చీర్ల తిరుమల, జాడీ మహేశ్వరి, హట్కర్ రూపాదేవి, ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ఎంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల ముందు ధర్నాచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 5 ప్రభాతవార్త :**

యూనివర్శిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాల ముందు సమ్మె చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు విద్యార్థులనుంచి మేముసైతం మా గురువులకు మద్దతు తెలుపుతాము వారి ఉద్యోగాలను రెగ్యులర్ కావడానికి మేముకూడా ప్రయత్నం చేస్తామంటూ రంగంలోక దిగిన విద్యార్థులు గురువారం ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టు అధ్యాపక సంఘం కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు హాజరై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలోని కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేస్తామని అనేకమార్లు మాటివ్వడం జరిగింది. ఆ మాటను నిలబెట్టుకొని మా ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరారు. కేయూసీటీఏ కోచైర్మన్ డా.మాదాసి కనకయ్య మాట్లాడుతూ అనేక రకాలుగా ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు విన తుల ద్వారా నిరసనల ద్వారా గత మూడు నెలలనుంచి మా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ సావుల సురేష్, డాక్టర్ ఎస్.సతీష కుమార్, డాక్టర్ కర్రె సదాశివ్, డా.కె.సాయి చరణ్, డా.ప్రసాద్, డా.శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తండాలను గ్రామ పంచాయతీలు చేసిన ఘనత కేసీఆర్‌దే

**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**రాయపర్తి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

తండాలను గ్రామ పంచాయతీలు చేసిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.గురువారం మండలంలోని ఏకె తండా, సూర్య తండా, బాలాజీ తండా, బాల్ నాయక్ తండా, జయ రామ్ తండా,దుబ్బ తండా, పానిష్ తండాలో ప్రత్యేకంగా తండా బాట కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ఘనత కేసీఆర్ దేనని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పాలనలో గుడాలకు మహర్దశ లభించి నేడు స్వయం పాలనలో స్వతంత్ర పాలన సాగించుకుంటూ గ్రామ పంచాయతీలుగా వెలుగొందుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావాత్ నరసింహానాయక్, జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల అభివీద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుదీర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, జక్కుల వెంకట్ రెడ్డి, సర్పంచులు మూడు రంగమ్మ, మునవతు



అమ్మిమంజ్యా, కౌసల్యహనుమ నాయక్, ఎంపీటీసీలు, వివిధ మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా డాక్టర్ శంకరయ్య



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 5 ప్రభాతవార్త :**

తెలుగు పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షుడిగా డాక్టర్ మంథని శంకరయ్య – కాకతీయ విశ్వ విద్యాలయం తెలుగు విభాగం పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షుడిగా విభాగ ఒప్పంద అధ్యాపకుడు డాక్టర్ మంథని శంకరయ్యను కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు నియమించారు. ప్రస్తుత పాఠ్యప్రణాళిక అధ్యక్షుడు ఆచార్య బన్న ఐలయ్య ఉంచి బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ ఎం.శంకరయ్యకు విద్యార్థులు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## రాజనీతి శాస్త్ర విభాగాధిపతిగా డాక్టర్ కె.వీరస్వామి



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 5 ప్రభాతవార్త :**

కేయూ పొలిటికల్ సైన్స్ విభాగ నూతన విభాగాధిపతిగా విభాగ ఒప్పంద అధ్యాపకుడు డాక్టర్ కె.వీరస్వామిని తిరిగి ఉత్తర్వులు వచ్చేవరకు నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులుజారీచేశారు. డాక్టర్ వీరస్వామి ప్రస్తుత విభాగాధిపతి ఆచార్య వి.రామచంద్రం నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ వీరస్వామికి పలువురు విద్యార్తులు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన మండల ఎంపిపి



**పస్ర ప్రభాతవార్త :**

గురువారం గోవిందరావుపేట మండల పసర గ్రామానికి చెందిన ముద్దబోయిన విమల రేషన్ షాపులో గోవిందరావుపేట మండల ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరలను మహిళ సోదరిమనులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించుకునే అతి పెద్ద పండగ బతుకమ్మ దసరా కానుకగాను ముఖ్యమంత్రి ప్రతి ఆడపడుచుకకు చీరను అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వెలిశాలి స్వరూపా. బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస చారి, బండి నాగేశ్వరరావు, ఎల్లావుల శేఖర్, చంచు యాకుబ్, పసుల భద్రయ్య, గడ్డం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ కాలువ నిర్మాణ పనులు ప్రారంభం



**చెన్నారావుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో గురు వారం సైడ్ కాలువ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.ఈ మేరకు జెడ్పి కో ఆప్షన్ నిధుల నుండి 5 లక్షల రూపాయల ఖబరిస్తాన్ నుండి చిట్టె లింగయ్య ఇంటి వరకు నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ,సిసి నిర్మాణ పనులను చెడ్పి కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, సర్పంచ్ కుండె మల్లయ్య, ముస్లిం మైనారిటీ సంఘం మండల అధ్యక్షుడు ఎండి అయ్యుమ్, యువ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సహాకారంతో జెడ్పి కో ఆప్షన్ నిధులు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయినాయని అన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దారావతు శ్రీను, నాయకులు జున్నుతుల శ్రీధర్ రెడ్డి, గొడిశాల సురేందర్, గట్ల రాంబాబు, ఎడ్ల మల్లయ్య, కంకల రాజు, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు 6 గ్యారంటీల కార్యక్రమం



**పర్వతగిరి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు అబ్రపురి వెంకటేశ్వర్లు మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు 6 గ్యారంటీల నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి వర్ధ రాజేశ్వర్ రావు మరియు వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.కాంగ్రెస్ 6 గ్యారంటీలు హామీలను గడప గడపకు తెలియజేశారు.అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రతి పేద వాడికి ప్రతి ఉరిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని బిఆర్ఎస్ పార్టీ ద్గొ హామీలు కళ్లి బొల్లి మాటలు తప్ప ప్రజలకు చేసింది ఏమిలేదు అని బిఆర్ఎస్ పార్టీ కాలం చెల్లింది అని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ డిక్లర్ చేసిన 6 హామీలను ప్రజలకు తెలియజేయడం జరిగింది.మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెలా రూ.2500,500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా రూ.15 వేలు, కౌలు రైతులు 12 వేలు వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్.గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటిస్థలం మరియు 5 లక్షలు, ఉద్యమకారులకు 250 చగ ఇంటి స్థలం, యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్,చేయూత 4000 నెలవారీ ఫించన్ 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా అమలు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రదాన కార్యదర్శి పల్లూరి దిలీప్ గౌడ్, మండల ప్రదాన కార్యదర్శి మంకాల శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రబోయిన సాంబరాజు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బతుకమ్మ చీరెలను పంపిణీ చేసిన సర్పంచ్



**పర్వతగిరి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

పర్వతగిరి మండలం వడ్లకొండలో బతుకమ్మ చీరల పంపిణీ స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అత్తిరేవతి కుమార్, ఉప సర్పంచ్ ఉప్పలయ్య, పంచాయతీ కార్యదర్శి సునీల్ మరియు మహిళలు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే హడావుడి శంకుస్థాపనలు

**-రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలి -అధికారంలోకి రాగానే ఆరు పథకాలు అమలు -మోసపూరిత బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలి -కుట్టు మిషన్లతో కొత్త నాటకం -భారీగా తరలివచ్చిన కార్యకర్తలు -జోడో యాత్రలో దొంతి మండిపాటు**



**చెన్నారావుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

ఎన్నికలు సమీపిస్తున్నందున ఓటమి భయం తోనే ఎమ్మెల్యే హడావుడి శంకుస్థాపనలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవరెడ్డి మండిపడ్డారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో తిమ్మరాయినిపహాడ్ క్రాస్ రోడ్ నుండి నెంబర్ వన్ కాలనీ మండల కేంద్రం చెన్నారావుపేట ప్రధాన రహదారి గుండా గురువారం కొనసాగింది. ఇందుకు వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యేకు పూలతో స్వాగతం పలికారు. ప్రభ బండ్లలో కార్యకర్తలు నృత్యాలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 సంవత్సరాల పాటు గుర్తుకు రాని పథకాలు ఇప్పుడే వచ్చాయన్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొంది ప్రజలను మోసపూరితదగా కోరు ప్రభుత్వాన్ని గద్దె దింపే సమయం వచ్చిందన్నారు. మరో రెండు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుంటే అభివృద్ధి పథకాలకు జీవోలు వచ్చాయి అనడం సిగ్గుచేటు అన్నారు.

**అధికారంలోకి రాగానే ఆరు పథకాలు అమలు**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముందుగా ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియామ్మ ఇచ్చిన ప్రజల మాట అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియామ్మ కాంగ్రెస్‌ను గెలిపించుకొని బహుమతి ఇవ్వాలన్నారు. ఇక అధికార పార్టీ నేతలు చేసే ఆరోపణలు తిప్పికొట్టారన్నారు. దళితులను మోసం చేసేందుకు దళిత పథకం అన్నారు. అలాగే 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయక గిరిజనులను దగా చేసిందన్నారు.

**కుట్టుమిషన్లతో కొత్త నాటకం**

నర్సంపేట ప్రాంతంలో కుట్టుమిషన్లు ఇస్తామంటూ అధికార పార్టీ నాయకులు కొత్త నాటకం ఆడుతున్నారన్నారు. ఎన్నికల ముందే వారికి ఇవన్నీ గుర్తుకొచ్చాయన్నారు. రుణమాఫీ అమలు కాగా ఇండ్లు ఇవ్వక ముఖ్యమంత్రివి అన్ని తుపాకి రాముడు మాటలే అన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, ప్రధాన కార్యదర్శి తూటి పావని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మొగిలి, వెంకటరెడ్డి, మంద యాకయ్య గౌడ్, సిద్ధన, రమేష్, తప్పెట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఛాయా సోషల్ సర్వీస్ సొసైటీ నర్సంపేట వారి ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ వారి సహకారంతో 12వ వార్డులోని ముస్లిం మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ 45 రోజులు నిర్వహించారు. శిక్షణ పూర్తి అయిన అనంతరం నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు గురువారం పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఛాయా సోషల్ సర్వీస్ సొసైటీ కార్యదర్శి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి విచ్చేసినారు. ప్రత్యేక ఆహ్వానితులుగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజినికిషన్, 12వ వార్డు కౌన్సిలర్ ఎండి పాషా, దార్ల రమాదేవి, ఇందిరా విచ్చేసినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నర్సంపేట శాసనసభ్యులు మాట్లాడుతూ కార్యక్రమాన్ని నిర్వహించిన ఛాయా స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులను అభినందించినారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. మహిళా సాధికారత సాధించాలని మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మగ్గం శిక్షణను పొందిన మహిళలు చిన్న చిన్న వ్యాపారాల ద్వారా స్వయం సమృద్ధిని సాధించి ఆర్థికంగా ఎదగాలని అందుకు తన వంతు సహకారాన్ని



ఎల్లవేళలా అందిస్తానని అన్నారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సంస్థ సభ్యులు కరుణ, అజయ్, రవి, ఛాయా స్వచ్ఛంధ సంస్థ సభ్యులు కమల్, నాడెం శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం




**నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహి ంచారు. నర్సంపేట పట్టణ కేంద్రంలో శ్రీ ధరణి స్వచ్ఛంధ సేవా సంస్థ చైర్మన్ కళ్లేపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి డిఇఎ ఫండ్ స్కీమ్ ద్వారా స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్ విచ్చేసి ఉద్దేశించి మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి సాకథయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. సామాజిక భద్రత పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను బ్యాంక్ ఖాతాదారులు దీనిని వినియోగించుకోవాల న్నారు. బ్యాంక్ ఋణం పొందాలంటే అందరు సరైన సిబబిల్ స్కోర్‌ని కలిగి ఉండాలి. సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలి. అనవసరమైన ఖర్చులు తగ్గించుకొని అధిక మొత్తంలో డబ్బుని పొదుపు చేసుకో వాలని ఆయన అన్నారు. లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్‌సి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ టి భాస్కరా చారి, శ్రీ ధరణి సంస్థ కో ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, సిఎలు మాస్ సునీత, మహిళా సంఘాల ప్రతినిధులు శైలజ, జ్యోతి, రైతు సంఘాల ప్రతినిధులు గంగాధర్, తిరుపతి, ఈ స్రవంతి, కళాకారులు ఎం శ్రీశైలం, డి సందీప్, ప్రముఖ యువజన సంఘాల ప్రతినిధులు కే గణేష్, ప్రణీత, రాఘవ, మరియు స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## డీటీఎఫ్ రాష్ట్ర మహా సభలు విజయవంతం చేయాలి

**నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) 5వ రాష్ట్ర మహా సభలు విజయవంతం చేయాలని, విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తున్న సంఘం మహాసభలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కూనమల్ల కొమ్మాలు పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 15,16,17 తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో డీటీఎఫ్ రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొమ్మాలు మాట్లాడుతూ విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులో వివక్షత కారణంగా పాఠశాలలో సమస్యలు పేర్కొపోవడం జరిగిందన్నారు. పర్యవేక్షణ అధికారులు లేని కారణంగా పాఠశాలలో పర్యవేక్షణ లోపించిందన్నారు. పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కొర్ర సారయ్య, మండల అధ్యక్షుడు సర్దార్, ప్రధాన కార్యదర్శి పుజారి రవి, కె నాగేశ్వర్, సంతోష్ కుమార్, బుచ్చి రాములు, ఉమాదేవి, బి వెంకటేశ్వర్లు, వీరేందర్, భిక్షపతి, గిరగాని శ్రీనివాస్, మర్ధ వెంకటేశ్వర్లు, పాలడుగుల రాజేందర్, కె లక్ష్మయ్య, రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## చెల్లెకు అన్నకు కానిస్టేబుల్ ఉద్యోగాలు



**నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని కమ్మపల్లి గ్రామానికి చెందిన దళిత నిరుపేద కుటుంబంలో చెల్లెకు, అన్నకు పోలీసు ఉద్యోగాలు వరించాయి. కమ్మపల్లి గ్రామానికి చెందిన చిలువేరు రమ రవిలు కూలీ పనులు చేసుకుంటూ పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. ఆ దంపతులకు ముగ్గురు పిల్ల లు రవి కుమార్, శ్రీకాంత్, వినిత ఉన్నారు. అయితే పెద్ద వాడు డిగ్రీ వరకు చదివి కంప్యూటర్ పని నేర్చుకొని ప్రైవేట్ పని చేస్తు న్నారు. రెండోవ వాడు శ్రీకాంత్, కుమార్తె వినితలు డిగ్రీ వరకు చదివారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికెషన్ వేయగా శ్రీకాంత్, వినిత పట్టుదలతో చదివి ప్రతిభ కనబరిచి వినిత సివిల్ కానిస్టేబుల్, శ్రీకాంత్ జైలు కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందారు. గ్రామంలో ఒకే కుటుంబంలో ఇద్దరికి ఉద్యోగాలు సాధించగా గ్రామ సర్పంచ్ వలుగుబెల్లి రంగారెడ్డి, జడ్పిటిసి కోమాండ్ల జయగోపాల్ రెడ్డి, ఎంపిటిసి వలుగుబెల్లి విజయలు అభినందనలు తెలిపారు.

## జల్లీలో రైతులకు చెక్కుల పంపిణీ




**చెన్నారావుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని జల్లి గ్రామంలో బాధిత రైతులకు గురువారం పంట నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేశారు. గతంలో కురిసిన అకాల భారీ వర్షాలతో పంటలు దెబ్బతినగా ఒక్కో ఎకరానికి ప్రభుత్వం రూ.10 వేలు పరిహారాన్ని మంజూరు చేసింది. ఇందులో భాగంగా గ్రామంలోని రైతులకు వచ్చిన చెక్కులను స్థానిక రైతు వేదికలో రైతు క్లస్టర్ అధ్యక్షులు యాట సుధాకర్, ఏఈఓ రఘు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో పరిహారం చెక్కులు మంజూరు అయ్యాయన్నారు. వీటిని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొర్ర రజిత, బోడ రామ్ ధన్ సొసైటీ డైరెక్టర్ దొంతరబోయిన కొమ్మాలు, మెరుగు బాబు, మంద భిక్షపతి, గంధం భాస్కర్, అంబాల ప్రవీణ్, బిట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తలు కానిస్టేబుల్‌గా ఎంపిక



**చెన్నారావుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

దంపతులు కానిస్టేబుల్‌గా ఎంపికై ఆదర్శంగా నిలిచిన సంఘటన మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన పెంతల రమ బుచ్చి రెడ్డి దంపతులకు కుమారుడు కుమార్తె ఉన్నారు. కుమారుడు రాజేందర్ సంగం మండలం మొంద్రాయి గ్రామానికి చెందిన కల్పనతో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. వివాహం అయినప్పటికీ కల్పినా రాజేందర్ దంపతులు ఉన్నత చదువుల పైనే దృష్టి పెట్టారు. సామాన్య రైతు కుటుంబం అయినప్పటికీ వీరు లక్ష్యం వైపు అడుగులు వేశారు. తొలిసారిగా పోలీస్ నియామక పరీక్షలు రాయగా దంపతులు సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలు వరించాయి. ఒకే కుటుంబం నుండి భార్యభర్తలు కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంతో వారి కుటుంబాల్లో సంతోషం వెల్లి విరిసింది. గ్రామంలో తొలిసారిగా దంపతులు కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం పట్ల గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి, గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు సంతోషం వ్యక్తం చేసి వారిని అభినందించారు.

# ప్రమాదాలను పట్టించుకోరా..?



**ప్రజల ప్రాణాలంటే లెక్క లేదా ?**
**ప్రమాదకరమైన బూర్గుపేట-లక్ష్మీదేవిపేట గ్రామాల మధ్య రోడ్డును మరమ్మతు చేపట్టరా ?**
**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్**

**ములుగు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**
మారేడు గొండ చెరువు కట్టకు గండ్లు పడి వరద తాకిడికి లక్ష్మీదేవిపేట-బూర్గుపేట గ్రామాల మధ్య ఉన్న రోడ్డు సుమారు కిలోమీటర్‌కు పైగా ధ్వంసమై ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారని బిజెపి జిల్లా అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి గురువారం రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ మాట్లాడుతూ రోడ్డు ధ్వంసమై నెల రోజులు గడుస్తున్నా తాత్కాలిక మరమ్మతుల పేరుతో కాలం వెళ్లదీస్తున్నారని ఆయన విమర్శించారు. నిత్యం వేలాది మంది ఇబ్బంది పడుతున్నా కాంట్రాక్టర్ల కొమ్ము కాసే విధంగా అధికారులు వ్యవహరించడం సిగ్గుచేటని తెలిపారు. చెరువు తెగిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని లేకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వైద్యుల తిరుపతి రెడ్డి, తక్కలపల్లి సుమన్ రావు, మండల ఉపాధ్యక్షులు కారుపోతుల దేవెందర్ గౌడ్, సంజీవ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, టేకుల చందు, భాస్కర్ రెడ్డి, తంగళ్లపల్లి శ్రీధర్, అజ్మీర రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిని పరామర్శించిన పొదెం క్రిష్ణ ప్రసాద్

**ములుగు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్ల తల్లి గడ్డం సుశీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు, తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పొదెం క్రిష్ణ ప్రసాద్ గురువారం గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి తమవంతు ఆర్థిక సహాయం అందజేశారు. సుశీల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సాంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ 105 సంవత్సరాలు బ్రతికిన సుశీలకు ఆరుగురు కుమార్తెలు, ఆరుగురు కుమారులు ఉండటం సంతోషకరమని తెలిపారు. నిరుపేద కుటుంబంలో పుట్టి, ఉన్నత విద్యను అభ్యసించిన సుశీల కుమారులు గడ్డం వెంకటేశ్వర్లు, గడ్డం సింహాద్రిలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో చిందు హక్కుల కోసం కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్న వెంకటేశ్వర్లు, హక్కుల సాధనలో విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొట్టెపాక ప్రభాకర్, కుటుంబ సభ్యులు గడ్డం శ్రీహరి, నరహరి, సాయిలు, పశుపతి, మాణిక్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ములుగు మండలంలోని మహ్మద్ గౌస్ పల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ పాలెపు శ్రీనివాస్ తండ్రి పాలెపు రాజయ్య ఇటీవల మృతి చెందగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# ప్రజా సేవకురాలు సీతక్కనే గెలిపించుకుందాం

**ఫామ్‌హౌజ్ నాయకులు వద్దు**
**సీతక్క నాయకురాలు కాదు సేవకురాలు**

**మంగపేట అక్టోబర్05, ప్రభాతవార్త**
ములుగు నియోజక వర్గంలో ప్రతీ ఇంటిలో ఆడ బిడ్డగా ఉంటున్న ములుగు ఎమ్మెల్యే సీతక్కను ముచ్చటగా మూడోసారి గెలిపించుకుందామని ఫామ్‌హౌజ్ నాయకులు మనకు వద్దని కష్టాల్లో ఉంటే వచ్చి బుజం తట్టేవారు మన నాయకులు కావాలని అలాంటి నాయకురాలు సీతక్కను గెలిపించు కుందామని మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి అన్నారు. ఈసారి ఎన్నికల్లో ఏవిధంగానైనా సీతక్కను ఓడించాలని కంకణం కట్టుకున్న బిఆర్ఎస్ నాయకుల కల నెరవేరదని సీతక్క రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిందని తెలంగాణా రాష్ట్రంలో ఎవరూ చేయని ప్రజా సేవ సీతక్క చేస్తుందని ఏఇంటిలో సమస్య ఉన్నా నేను ఉన్నా అని వచ్చి గడపతడుతుందని అటువంటి నాయకురాలు సీతక్కను ఓడించాలని ఆమెపై అసత్య ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల పద్దతి మార్చుకోవాలని జయరాంరెడ్డి హెచ్చరించారు. సీతక్కను ఓడించాలని అధికార పార్టీల నాయకులు అంటున్నారు. అసలు సీతక్కను ఎందుకు ఓడించాలి నిత్యం ప్రజలకు సేవ చేస్తున్నందుకా, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నందుకా, నిత్యం ప్రజల్లో ఒక కుటుంబ సభ్యురాలుగా ఉంటున్నందుకా, కష్టాల్లో ఉన్న నియోజక వర్గ ప్రజలకు స్వచ్ఛంధ సేవా సంస్థల ద్వారా వారిని ఆదుకుంటున్నందుకా, ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నందుకా, ఎమ్మెల్యే లాగా ఫామ్ హౌజ్‌లలో, ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఉండనందుకా ఎందుకు సీతక్కను ఓడించాలని బిఆర్ఎస్ నాయకులు కాలుదువ్వుతున్నారని ఒక ఆదివాసీ మహిళా ఎమ్మెల్యేపై బిఆర్ఎస్ నాయకులు మాటలతో మూకుమ్మడి దాడి చేస్తున్నారని జయరాంరెడ్డి ఆరోపించారు. ప్రకృతీ వైపరిత్యంతో ఎర్రగాండ్లలో సుమారు 35ఇల్లు సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగలడంతో వారి పరిస్థితి తెలుసుకున్న సీతక్క వారిని ఆదుకోవాలని ఒక్క పిలుపు నివ్వడంతో సుమారు 350స్వచ్ఛంధ సేవా సంస్థలు ముందుకు వచ్చి బాదితులను అన్ని విధాలుగా ఆదుకున్నందుకా సీతక్కను ఓడించాలి, ప్రభుత్వ పధకాల్లో అవినీతి జరుగుతుందని, ప్రభుత్వ పధకాలు అన్నీ వాళ్ల పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని, పేద ప్రజలకు ఇవ్వడం లేదని, పేదవారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకా సీతక్కను ఓడించాలి ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు సీతక్కపై తప్పుడు ఆరోపనలు మానుకుని పేద ప్రజలకు న్యాయం చేయాలని లేకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలే అధికార పార్టీ నాయకులకు బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లేపల్లి శివప్రసాద్, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎండీ ఇస్సార్‌ఖాన్, జిల్లా సెక్రేటరీ తూడి భగవాన్‌రెడ్డి, మసిరెడ్డి వెంకట్‌రెడ్డి, పూజారి సమ్మయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, బీసీసెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు, యూత్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొంకతి సాంబశివరావు, నర్రా కిషోర్, కోడెం బాలక్రిష్ణ, గంటా సునితారావు, గాదె శ్రావణ్, పల్లికొండ యాదగిరి, చాద మల్లన్న, హిదయతుల్లా, చౌళం వెంకటేశ్వర్లు, నరేందర్ పాల్గొన్నారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం

**దుగ్గొండి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు 600 మీటర్స్ రన్నింగ్ విభాగంలో నిఖిల్ నాయక్, ప్రథమ బహుమతి, అజయ్ ద్వితీయ బహుమతులను, 100 మీటర్స్ విభాగంలో అజయ్ ద్వితీయ బహుమతులను గెలుపొందారు. అనంతరం విద్యార్థులను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం వస్తుందన్నారు. ఆటలు భవిష్యత్‌లో మంచి మార్గం చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



ప్రబాకర్, రాజు, సుకుమార్, సోమరాణి, సురేష్, సమత, అనిత, సునీత, కోటి, రాణి, మషీర్, రమేష్, సందీప్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ముస్లింలు సామాజిక న్యాయం కోసంపోరాడాలి

**సామాజిక ముస్లిం మహిళా న్యాయ వేదిక జిల్లా అధ్యక్షురాలు ఎండీ. పహీమా సుల్తానా**



**ములుగు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**
ముస్లింలు సామాజిక న్యాయం కోసం పోరాడాలని సామాజిక ముస్లిం మహిళా న్యాయ వేదిక జిల్లా అధ్యక్షురాలు ఎండీ. పహీమా సుల్తానా అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన ముస్లిం మహిళల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాటా్లడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముస్లింలు సకల జనులతో అవిశ్రాంత పోరాటం చేశారని తెలిపారు. ముస్లింల జానాభా దామాషా ప్రకారం ముస్లిం లకు, ముస్లిం మహిళలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించలేదని ఆమె ఆవేదన చెందారు. తమ జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే లు రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి అసెంబ్లీ లో సీట్లు కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు. మనువాద పార్టీలతో కలిసి చీకటి ఒప్పందాలు పొత్తులు పెట్టుకొని ముస్లింలకు టూ లేట్ బోర్డు తగిలించడం అన్యాయమని తెలిపారు. ముస్లిం ఓట్లతో గెలుస్తూ మాకు అసెంబ్లీ లో ప్రతి జిల్లా నుండి రెండు సీట్లు కేటాయించాలని అప్పుడే మాకు గుర్తింపు, సామాజిక న్యాయం జరుగుతుందని పహీమా సుల్తానా డిమాండ్ చేశారు.
ఫొటో.........2)ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ఆంధోళన.

## ప్రియుడు ఇంటిముందు ప్రియురాలు ఆందోళన

**పెళ్ళి చేసుకోవాలని డిమాండ్**



**మంగపేట అక్టోబర్05, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని కోమటపల్లి గ్రామానికి చెందిన కారుభోతుల రవి గత 4సంవత్సరాలుగా అదే గ్రామానికి చెందిన నాగాసమీరా(22), ప్రేమించి మోసం చేశాడని బాదితురాలు గురువారం ప్రియుడి ఇంటి ముందు ఆంధోళనకు దిగడంతో మండలంలో సంచనంగా మారింది. అయితే గత 4సంవత్సరాలు తనను వాడుకుని గర్బవతిని చేశాడని గర్బం తీపించాడని తీరా పెళ్ళి చేసుకోవాలని నిలదీస్తే పెళ్ళి చేసుకోనని చెప్తున్నాడని తనకు న్యాయం చేయాలని బాదితురాలు కోరుతుంది. అయితే బాదితురాలి తండ్రి మృతి చెందాడని తల్లి మాత్రమే ఉందని బాదితురాలికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నేడు మంత్రి నిరంజన్ రెడ్డి కన్నరావుపేటకు రాక

**నల్లబెల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
మండలంలోని కన్నరావుపేట గ్రామానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి రానున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరి చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన పరిశోధన కేంద్రాన్ని మండలంలోని కన్నరావుపేట గ్రామంలో శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో రైతులకు పలు రకాల ఉద్యానవనానికి సంబంధించిన వ్యవసాయ శాఖకు అనుకూలమైన పంటలకు అనువుగా ఉంటుందని పలు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# నడికూడను మండలం చేసి అభివృద్ధి చేశా..

## నూతన తహశీల్దార్ కార్యాలయం ప్రారంబోత్సవం చేసిన ఎమ్మెల్యే చల్లా
## నూతన గ్రామపంచాయతీ భవనాల ప్రారంభం
## త్వరలో పోలీస్టేషన్ ఏర్పాటు..



నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ భవనాన్ని,మండలంలోని పలు గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం ప్రారంబోత్స వం చేశారు.మండలంలోని ధర్మారం గ్రామంలో 20 లక్షలతో,చౌటుపర్తి గ్రామంలో 20 లక్షలతో,ముస్త్యాలపల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మాణం చేసిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభం చేసి ముస్త్యాలపల్లి బస్‌షెల్టర్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమాలలో సర్పంచ్‌లు గోల్కొండ ఉమ,గూడెం క్రిష్ణమూర్తి, బొట్ల సంధ్య,మరియు పాలకవర్గం,పంచాయతీ కార్య దర్శులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో 2 కోట్ల 13 లక్షలతో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించి రెవెన్యూ అధికారులకు హ్యాండోవర్ చేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మట్లాడుతూ...నడికూడను మండల చేసి అభివృద్ధి చేశానని అన్నారు.త్వరలో పోలీస్టేషన్ రాబోతుందని,అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు నిర్మాణం అవుతాయన్నారు. మండల ప్రజలందరికి ఉపయోగపడే విదంగా తహ శీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభోత్స వం చేయడం జరిగింది.దీని కోసం ల్యాండ్ పోయిన వారికి, రోడ్డు కింద పోయిన వారికి రెండు, మూడు రోజుల్లో పట్టాలు ఇవ్వాలని ఎమ్మార్వోకు ఆదేశించారు. ఎమ్మెల్యే మట్లాడుతూ సాహసోపేతమైన నిర్ణయాలతో దేశంలోనే నంబర్ వన్ ముఖ్యమంత్రిగా,దేశంలోనే ఆదర్శ రాష్ట్రంలో తెలంగాణ ఉందని సీఎం కేసీఆర్ కృషి వలనే ఇది సాద్యమైందని అన్నారు.దీనికి 24 గంటల కరెంటు ఒక ఉదాహరణగా చెప్పవచ్చున్నారు. పరకాల అమరవీరుల జిల్లా కావాలని భదనాం చేయ డానికే కొందరు పండుకొని లేసి తిరుగుతున్నారన్నారని విమర్శించారు.బీజేపి ఎమ్మెల్యే ఉన్నపుడే పరకాల ఆర్డీవో ఆఫీసు పోయిందని అది తెచుకో నోళ్ళు అమర వీరుల జిల్లా కావాలంటు న్నారని విమ ర్శించారు. పరకాలలో అన్ని సౌక ర్యాలతో అభివృద్ధి జరుతుంద న్నారు.జరిగే అభి వృద్దిని చూసి కాంగ్రేస్, బీజేపి వాళ్ళు ఓర్వలేక పోతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం లోనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయ న్నారు. 200 రూపాయల పెన్షన్ ఇవ్వనోళ్ళు ఇపుడు 4 వేలు ఇస్తామని తిరుగు తున్నారని ముందుగా కాంగ్రేస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఇచ్చిన తర్వాత ఇక్కడ అడగాల న్నారు.వారి పార్టీకి గ్యారంటీ లేదు ఇక పథకాలకు గ్యారంటీ ఎక్కడదని ఆ సంద ర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ,ఎంపిపి మచ్చ అన సూర్య, వైస్ ఎంపిపి చందా కుమార స్వామి, పరకాల ఏసిపి కిషోర్,ఎమ్మార్వో నాగరాజు, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్,స్తానిక ఎంపిటిసి అప్పం చేరాలు,సొసైటీ చైర్మన్ లింగ మూర్తి, రెవెన్యూ అధికారులు,బీఆర్ఎస్ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి,మండల



నాయకులు, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ అధికారంలోకి రాగానే అభివృద్ధి చేస్తాం

## గేట్ మీటింగ్‌లో గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త

కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి అంటే ఎంటో చూపిస్తామని టీపీసీసీ మెంబర్, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో గురువారం గేట్ మీటింగ్ నిర్వహించి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. పేద ప్రజలు, కార్మికుల కోసం నిరంతరం పనిచేస్తున్న నాపైన కక్ష కట్టి ఓడించాలనే తపనతో డబ్బు సంచులతో బయలు దేరారని, నేను గెలిస్తే ప్రజలు గెలిచినట్లు, వాళ్ల గెలిస్తే డబ్బు సంచులు గెలిచినట్లు అవుతుందని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఎలాగైనా గెలవాలన్న తపనతో దళితబందు, బీసీ, మైనార్టీ బందుల పేరుతో ప్రజలను బయ భ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్ల పాటు జరగని అభివృద్ధి మళ్లి గెలిపిస్తే చేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రేస్ పార్టీ అధికా రంలోకి వస్తే ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో లక్ష రూపాయల రుణ మాఫీ రైతులకు చేయటం జరుగు తుందని, పంట నష్టపరిహారంతో పాటు గిట్టుబాటు ధర కల్పిస్తామని వెల్ల డించారు. ఫీజు రియంబ ర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలను తిరిగి పకడ్బందిగా అమలు చేసి ప్రజలకు కష్టాలు రాకుండా చూస్తామని వెల్లడించారు. సింగరేణి పరిశ్ర మను సీఎం కేసీఆర్ తమ స్వంత సంస్థలాగా వాడుకుంటూ నిధులను ఇష్టా రాజ్యంగా ఖర్చు చేస్తున్నారని, కార్మికుల శ్రమతో ఈ నాడు సింగరేణి సంస్థ



అభివృద్ధి దిశగా పయనిస్తుండగా సీఎం కేసిఆర్ మాత్రం సంస్థను నీరుకార్చుతున్నారని, సంస్థను కాపాడుకోవాల్సి న బాధ్యత కార్మికులపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, కేంద్ర కమిటీ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్, నాయకులు వేణుగోపాల్, బండి శ్రీనివాస్, ఇస్లావత్ దేవన్, అంబాల శ్రీనివాస్, దాట్ల శ్రీనివాస్, పృద్వీ, చరణ్, విజయ్, అనిల్ తదితరులు పాల్గోన్నారు.

# సిఎం కేసీఆర్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం

## -ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్, అక్టోబర్05, ప్రభాతవార్త



రాష్ట్రంలో పలు రాజకీయ పార్టీలు మాటలు చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నాయని సిఎం కేసీఆర్ ప్రభుత్వం అలా కాదని మాట ఇచ్చిందంటే కేసీఆర్ ప్రభుత్వం దానిని తూచా తప్పకుండా అమలుచేస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గురు వారం పట్టణంలోని 17వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం జిల్లాకేంద్రంలో ఆటోనగర్ కోసం 15ఏకరాల స్థలం కేటాయించడంతో వివిధ ఆటోమోబైల్ యజమానులు, వర్కర్స్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా డుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నివర్గాలకు సమ న్యాయం జరిగిందన్నారు. ఏ ఒక్క వర్గాన్ని వదిలిపెట్టకుండా వారందరికి సంక్షేమ పథకాలు అందజేసిన గొప్ప సిఎం కేసీఆర్ అని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎం.డి ఫరీద్, కౌన్సిలర్ యాళ్ల పుష్పలతారెడ్డి, కౌన్సిలర్లు, బారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన పిఓ అంకిత్

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ ఐఎఎస్ ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఏటూరునాగారం మండలంలోని ఆకులవారి ఘనపూర్ గ్రామానికి చెందిన బీర్ల మల్లయ్య భార్య నాగమణి పాముకాటుతో మరణించినారు వారికి రూ.15వేలు చెక్కును ఇచ్చారు. ములుగు మండలం పందికుంట గ్రామానికి చెందిన భూక్యా మహేశ్వరికి ఆపరేషన్ అయింది. వారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల చెక్కును ట్రైబల్ రిలీఫ్ నండి ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ బుధవారం వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, జె. వసంతరావు, అకౌంట్స్ ఆఫీసర్, ఆర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న లాభాల వాటా చెల్లింపు

కోల్‌బెల్ట్, అక్టోబర్05, ప్రభాతవార్త

సింగరేణి ఉద్యోగులకు లాభాల వాటాను ఈనెల 16న చెల్లించనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ (ఫా) ఎన్ బలరాం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 2022=23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి పరిశ్రమ రూ. 2222 కోట్ల నిఖర లాభంను ఆర్జించింది. ఇందులో 32 శాతంను సుమారు రూ. 711.18 కోట్లు లాభాల వాటా కింద సంస్థలోని ఉద్యోగులకు పంచటం జరుగుతుందని ఇప్పటికే యాజమాన్యం ప్రకటన చేసింది. కాగా ఈనెల 16న లాభాల వాటాను చెల్లించాలని తెలంగాణ బొగ్గ గని కార్మిక సంఘం నాయకులు బి వెంకట్రావు, మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్యలు సింగరేణి సీఎండీ, డైరెక్టర్‌ల దృష్టికి తీసుకుపోయారు. దీంతో ఈనెల 16న ఉద్యోగుల బ్యాంకు ఖాతాలలో జమ చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్ పనితీరు ఆధారంగా 14 శాతం రూ. 99.57 కోట్లు, వ్యక్తిగత పనితీరు ఆధారంగా రూ. 604.50 కోట్లను అందజేయాలని డైరెక్టర్ విడుదల చేసిన ఉత్తర్వులు పేర్కొన్నారు. భూగర్భ గని కార్మికులకు రోజుకు 748.58, ఓపెన్‌కాస్టు, ఇతర సర్ఫేస్ శాఖల్లో పని చేస్తున్న కార్మికులకు రోజుకు 578.69 చొప్పున పనిచేసిన దినాలకు లెక్క కట్టి లాభాల బోనస్ చెల్లిస్తారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటాను అందజేయటం కోసం కృషి చేసిన టీబీజీకేఎస్ అగ్ర నాయకులకు ఈ సందర్భంగా భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్05, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాలోని కోర్టుసెంటర్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎంపి మాలోతు కవితలు పూలమాలలు వేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లా డుతూ.. డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ రాజ్యాంగాన్ని రచిం చాడని అందులో వెనుకబడిన వర్గాలకు చెందిన మాల, మాదిగలకు రిజర్వేషన్‌లు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపా డన్నారు. అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు. మాటల రూపంలో కాకుండా అచరణల రూపంలో చేసి చూపించాలని ఆనాడే అంబేద్కర్ చెప్పాడన్నారు. మీరందరు నాకు అండగా ఉంటే మహబూబాబాద్‌ను ఎలా అభివృద్ధి చేస్తానో చూపిస్తానన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆనాడు మహబూబాబాద్ ఎలా ఉంది ఈరోజు ఎలా ఉందో ప్రజలు ఒకసారి నెమరువేసుకోవాలన్నారు. మానుకోటకు మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలను తెచ్చానని భవిష్యత్తులో అనేక కళాశాలలను తీసుకొచ్చి మానుకోటను విద్యాహబ్‌గా మారుస్తానన్నారు. ఇలా చెప్పుకుంటే పోతే అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఎండి.ఫరీద్, వార్డు కౌన్సిలర్లు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామసంజీవరావు, తప్పెట్ల వీరన్న, వివిధ ప్రజా సంఘాలు, కులసంఘాల నాయకులు, ఆర్డివో అలివేలు, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, డిఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 16వ రోజుకు చేరిన వంట కార్మికుల సమ్మె

## పెంచిన వేతనాలు ఖాత్లో జమ .. అయ్యేంత వరకు సమ్మె విరమించం.. జిల్లా కార్యదర్శి గున్నాల రాజకుమారి

ములుగు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :




పెంచిన వేతనాలు తమ ఖాతాల్లో జమ చేసే వరకు సమ్మె కొనసాగుతుందని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గున్నాల రాజకుమారి అన్నారు. ఏఐటియుసి రాష్ట్ర నాయకులు జంపాల రవీందర్ ఆధ్వర్యంలో వంట కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం బడ్జెట్ విడదల చేసినట్లు ప్రకటించినప్పటికీ ఇంత వరకు పెంచిన వేతనాలు తమ ఖాతాల్లో జమ కాలేదని తెలిపారు. ఖాతోల్లో పెంచిన వేతనలు, పెండింగ్ బిల్లులు జమ అయ్యేంత వరకు సమ్మె కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు జేరిపోతుల పైడి బాబు, శ్రీనివాస్, మధ్యాహ్న భోజన కార్మిక నాయకులు ఉమాదేవి, లక్ష్మీ, రవీంద్ర, లలిత, రమ్యకృష్ణ, రజిత, సూరమ్మ, కౌసల్య, లక్ష్మీ, భాగ్య, పద్మ, స్వరూప, సౌందర్య, సునిత, రాజక్క తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటిఆర్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

**- జిడబ్ల్యు ఎంసి కమిషనర్ షేక్ రిజ్వానా బాషా**

**- క్షేస్థాయిలో అధికారులతో కలిసి ఏర్పాట్ల పరిశీలన**



**పోచమ్మ మైదాన్,అక్టోబర్ 05, ప్రభాతవార్త :** రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కేటిఆర్ శుక్రవారం నగర పర్యటన సందర్భంగా పకబ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వానా బాషా అన్నారు. మంత్రి పర్యటించి నగరంలో అభివృద్ధికి సంబంధించిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, సంక్షేమ సభ జరిగే ప్రాంతాల్లో కమిషనర్ ఏర్పాట్లను పరిశీలించి మరింత సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ సుబేదారి ఆర్ట్సన్స అండ్ సైనునస కళాశాల హెలిప్యాడ్, మడికొండలో ప్రారంభించనున్న క్వాడ్ రాంట్ఐటి టెక్నాలజీస్, రహదారుల భవనాల శాఖ అతిధి గృహం, లక్ష్కర్ బజార్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించే సిఎం అల్పాహారం తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లను స్వయంగా అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే కేటాయించిన విధులను సంబంధిత అధికారులు అంకిత భావంతో నిర్వర్తించాలని, మంత్రి పర్యటన ప్రారంభం నుంచి ముగిసే వరకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ముఖ్యంగా ఖిల్లా వరంగల్‌లో జరిగే సంక్షేమ సభకు మంచినీటి సౌకర్యం, సీటింగ్, విద్యుత్ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అంతేకాకుండా శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, మలేరియా తదితర విభాగాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ మంత్రి పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిపి వెంకన్న, సిఎం హెచ్ఓ డా. రాజేష్, సిటి ప్లానర్ వెంకన్న, హెచ్ఓ రమేష్, డిసిపి ప్రకాశ్ రెడ్డి డిసి రవీందర్, ఇఇలు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్ కుమార్, శానిటరి సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ సర్కారు హ్యాట్రిక్

**- తూర్పులో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే - బతుకమ్మ చీరల పంపిణీ**



**పోచమ్మ మైదాన్, అక్టోబర్ 05, ప్రభాతవార్త :** ఆడబిడ్డల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ సర్కారు హ్యాట్రిక్ సాధించాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా అందిచనున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 32వ డివిజన్ భగత్ నగర్‌లోని మహిళా కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బతుకమ్మ చీరలు పంపణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ మంత్రి కేటిఆర్ నాయకత్వాన తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా అందిచనున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆడబిడ్డలకు పెద్ద అన్నగా, ముసలివాళ్లకు పెద్దకొడుకుగా మారి దసరా, బతుకమ్మ పండుగ నాడు వాళ్ల ముఖాల్లో సంతోషాలు వెల్లివిరియాలని బతుకమ్మ చీరలు అందించడం జరుగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని యావత్ తెలంగాణకు ప్రజా రంజక పాలన అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతో బిఆర్ఎస్ సర్కారు హ్యాట్రిక్ సాధించాలని, ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీర్వాదంతో రెండోసారి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం వరంగల్ కరీమాబాద్‌లో ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుంచి 18 లక్షల వ్యయంతో నేతాజీ ఆదర్శ సోషల్, కల్చరల్ ట్రస్ట్ ఆదర్శ పరపతి సంఘం కమ్యూనిటీ హాల్ భవన మరమ్మతుల కోసం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిద్దం రాజు, పల్లం పద్మరవి, కుడా డైరెక్టర్ మొడం ప్రవీణ్, డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, టిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్, రాంకి యాదవ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా... ఎమ్మెల్యే అరూరి

**- కాంగ్రెస్‌ను నమ్మితే...మళ్లీ పాత రోజులు తప్పవు**

**- రూ.49.9కోట్లతో ప్రారంభోత్సవాలు... శంకుస్థాపనలు**

**- డప్పుచప్పుళ్లు... డీజే నడుమ... మహిళల కోలాటాలతో ఘన స్వాగతం**

**- దళిత బంధుపై అరూరికి నిరసన సెగ**



**ఐనవోలు,ప్రభాతవార్త** నన్ను మళ్లీ ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదిస్తే వర్ధన్నపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలుపుతానని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గురువారం ఐనవోలు మండల పరిధిలోని నర్సింహులగూడెం, ముల్కలగూడెం, కొండపర్తి, వనమాలకనపర్తి, ఒంటిమామిడిపల్లి, ఐనవోలు, పెరుమాండ్లగూడెం, ఉడుతగూడెం, రెడ్డిపాలెం, నందనం, కక్కిరాలపల్లి, పంతిని, రాంనగర్, పున్నేలు గ్రామాల్లో రూ.47కోట్ల 9లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులతో పాటు శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో రూ.2కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మొత్తం రూ.49కోట్ల 9లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభోత్సవాలు, శంకస్థాపనలు చేశారు. అనంతరం బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. అలాగే అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలకు వాటర్, బాటిల్లు, టిఫిన్స్ బాక్స్‌లను అందజేశారు.ఆయా గ్రామాల్లో డప్పుచప్పుళ్ల డీజే నడుమ మహిళలు బోనాలుతో పాటు కోలాటాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అంతేకాకుండా ఐనవోలు గ్రామంలో పలువురికీ ఎమె మ్మల్యే గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ కాపీలను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ పాటుపడుతున్నారని అన్నారు. రాష్ట్ర రైతన్నల ముఖంలో ఆనందం చూడాలని దండగలా ఉన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన మహానీయుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు.కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ గత పాత రోజులు తప్పవని హితబోధ చేశారు.కాంగ్రెస్ నాయకులు కత్తి వాళ్లది కాదు.. నెత్తి వాళ్లది కాదు కానీ ఎన్నికల వేళ ఏదో మాయమాటలు చెప్తారని నమ్మి మోసపోవద్దని కితాబిచ్చారు. కాగా కొండపర్తి,వనమాలకపర్తి గ్రామాల్లో దళితబంధుపై యువకులు ఎమ్మెల్యేను అడ్డుకుని గో బ్యాక్ ప్లే కార్డులతో నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు.కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు,జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ,వైస్ ఎంపీపీ తంపుల మోహన్,నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు,పాక్స్ చైర్మన్ వనంరెడ్డి,మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య,మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలీ,మండల ప్రధానకార్యదర్శి బుర్ర రాజశేఖర్ గౌడ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్,మండల పంచాయితీ అధికారి రఘుపతిరెడ్డి, ఐకెపి ఏపిఎం రాజ్‌కుమార్,సీసీలు మోహన్‌బాబు, ఎల్లయ్య, నాయకులు సింగారం రాజు, మరుపట్ల నరేష్, గూబ అరుణ , దుప్పెల్లి కొమురయ్య, బరిగెల సదానందం, పల్లకొండ సురేస్, అబ్బాస్‌అలీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, సొసైటీ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, ఆయా శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వరంగల్ వార్త

# ఆశాలు కలెక్టరేట్ ముట్టడి... ఉద్రిక్తం లాఠీ చార్జ్ తోపులాట

**- 200 మంది అరెస్ట్ - గాయపడ్డ పదిమంది ఆశాలు**



**హన్మకొండ,ప్రభాతవార్త:** తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ సిఐటీయు ఆధ్వర్యంలో గత 11రోజులుగా హన్మకొండ జిల్లాలో ఆశాలు నిరవధిక సమ్మె చేస్తున్నారు.సమ్మెలో భాగంగా గురువారం కలెక్టరేట్ ముట్టడికి సిఐటియు జిల్లా పిలుపు మేరకు ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం గ్రౌండ్ నుండి ప్రదర్శనగా వందలాది మంది ఆశాలు కలెక్టరేట్‌కు బయలుదేరారు.కలెక్టరేట్ గేటు ముందర పెద్ద ఎత్తున పోలీసు బలగాలతో మోహరించి ఉన్నారు.కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించిన ఆశలను పోలీసులు ముళ్లకంచతో భారీకేడ్లతో పెద్ద పెద్దతాడులతో కలెక్టరేట్ లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఆశలు సిఐటియు నాయకులు తోసుకుని ముందుకు వెళ్లడంతో ఇరువురి మధ్య పెద్ద ఎత్తున తోపులాట వాగ్వాదం జరిగింది.మహిళలని చూడకుండా ఆశలను పోలీసులు జుట్టుపట్టి లాగారు.పిడి గుద్దులు గుద్దారు.పది మంది ఆశాలను తీవ్రంగా దెబ్బలకు తాగిలాయి. లోపలికి దూసుకు వెళ్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఉపాధ్యక్షులు బోట్ల చక్రపాణినీ లాక్కొని వెళ్లి బలవంతంగా పోలీస్ వాహనంలో వేశారు .సిఐటియె నాయకులను అరెస్టు చేయడంతో పోలీసుల వాహనం అడ్డుగా కూర్చొని నాయకులను విడుదల చేయాలని పోలీసు జులుం నశించాలని రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని ఆశాలను వేతనాలు పెంచాలని కేసీఆర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు.400మంది ఆశాలను సుబేదారి పోలీసు స్టేషన్‌కు తరలించారు.ముట్టడి కార్యక్రమంలో తెలంగాణ ఆశవర ్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు కరుణలత,రజిత,సిహెచ్ శ్రీవాణి, కల్పన, పద్మ, పుతిలి, సునీత, సూర్యకళ, శోభ, సుభాషిని, ఎల్లక్క, రాణి, సింగారపు రామా తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధామా

**- డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**

**హన్మకొండ,ప్రభాతవార్త:** మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో కేటీఆర్ వినయ్‌భాస్కర్‌లు వరంగల్ పశ్చిమ అభివృద్ధిపై చర్చకు సిద్ధామా అని మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి సవాల్ విసిరారు.గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో హంటర్ రోడ్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నేడు కేటీఆర్ వరంగల్ పర్యటన నేపథ్యంలో దాస్యం వినయ్‌భాస్కర్‌పై పశ్చిమ నియోజకవర్గంలో గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎన్నికలు వస్తున్న సమయంలో హడావిడిగా చేసిన పనులకై శంకుస్థాపనలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని విమర్శించారు.గతంలో ఖాజీపేటలో బస్టాండ్,కోచ్ ఫ్యాక్టరీ ఇంటర్,డిగ్రీ కాలేజీల ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు హామీ నెరవేర్చలేదన్నారు.కాళోజీ కళా క్షేత్రం గత 9సంవత్సరాల నుండి నత్త నడకన పనులు చేసి ఇప్పుడునాణ్యత లేకుండా పనులు హడావిడిగా చేసి ప్రారంభోత్సవం చేస్తున్నారని మండిపడ్డారు.కాజీపేట ఫాతిమా నగర్‌లో రెండవ బ్రిడ్జి నిర్మాణం కోసం ధర్నాలు చేస్తే మాపై కేసులు పెడితే ఇప్పటికి కోర్టుల చుట్టూ తిరుగుతున్నామన్నారు.9 ఏళ్ల అయిన బ్రిడ్జి పూర్తి కాలేదన్నారు.వరంగల్ పశ్చిమలో డబుల్‌బెడ్ రూం ఇళ్లను కట్టిన వాటిని కూడా పంపిణీ చేయడం లేదన్నారు.



## జనగామ వార్త



# ఐలమ్మ స్ఫూర్తితో మరో ఉద్యమానికి సిద్ధం

## - ములుగు ఎమ్మెల్యే సీతక్క



**పాలకుర్తి, అక్టోబరు 5 ప్రభాతవార్త :**

తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బీఆర్ఎస్‌పై మరోయుద్ధానికి ప్రజలు సిద్ధం కావాలని ములుగు ఎమ్మెల్యే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ధనసరి అనసూయ (సీతక్క) పిలుపునిచ్చారు. గురువారం దేవరుప్పుల మండలం రామరాజుపల్లిలో కాంగ్రెస్ ప్రజాసంకల్ప యాత్ర కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝూన్సీ రెడ్డితో వెళ్లుతూ మండలకేంద్రంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి తెలంగాణ సాయుధ పోరాట యోధరాలు చాకలిఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దొరతనానికి దోపిడీ దారులను ఎదురించిన గడ్డ అని ఆమె అన్నారు. కాంగ్రెస్‌పార్టీ మాట ఇస్తే అమలు చేసేంత వరకు మడమతిప్పని పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అందరి ఆకాంక్షలు నెరవేరుతాయని ఆమె అన్నారు. టీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షాల నాయకులపై కేసులు పెట్టడం నాయకులను కొనుగోలు చేయడం కోసం పనిచేస్తున్నారని ఆమె విమర్శించారు. తెలంగాణ బిడ్డల ఉసురుతీస్తున్న బీఆర్ఎస్‌ను తరిమికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. 123సంవత్సరాల కాంగ్రెస్‌పార్టీ కాంగ్రెస్‌పార్టీగానే ఉందని, 20సంవత్సరాల కింద ఏర్పడ్డ టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారందని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలోని ప్రతిపక్ష నాయకుల మీద కేసులు పెట్టి వివిధ రూపాలలో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని, బ్రిటీష్ వాడిని తరిమిన గడ్డ, రజాకార్లు దోపిడిదారులు, పెత్తందారులను తరిమిన గడ్డమీద ప్రజలు చైతన్యంతో ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధకారంలో రాబోతుందని చెప్పారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏమిచేయలేని మంత్రి దయాకర్‌రావు ములుగునియోజకవర్గానికి వచ్చినీతులు చెబుతాడని విమర్శించారు. తెలంగాణ ప్రాంత ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచినచన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే రాజకీయాలలోకి వచ్చిన ఝూన్సీ రాజేందర్‌రెడ్డిని దీవించాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సర్పంచ్‌లు గిరగాని హేమలత బక్కపుల్లయ్య, నాగభూషణం, నాయకులు జలగం కుమార్, బైరు భార్గవ్, ఎం.హరీష్, పుష్పలీల, నాగయ్య, జి.మహేందర్, జి.భాస్కర్, ఐలేష్ యాదవ్, మణెమ్మ శ్రీనివాసరావు, ఎల్లయ్య, రమేష్, వెంకన్న, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మల్లవరం రమేష్‌రెడ్డికి ప్రముఖుల నివాళులు

**బచ్చన్నపేట, అక్టోబరు 5 ప్రభాతవార్త :**



మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మల్లవరం రమేష్‌రెడ్డి దశదిన కర్మ గురువారం కేసిరెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా మండల ప్రముఖులు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, జిల్లా నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఈదుల కంటి ప్రతాప్‌రెడ్డి, పందిపల్లి సిద్దిరాంరెడ్డి, సర్పంచ్‌లు వడ్డెపల్లి మల్లారెడ్డి, గంగం సతీష్‌రెడ్డి, ఎంపీటీసీలు, గ్రామ మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుని చికిత్సనిమిత్తం రూ.25వేలు అందించిన గుడివంశీధర్‌రెడ్డి

**లింగాలఘణపురం, అక్టోబరు 5 ప్రభాతవార్త :**



క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాధితుడికి ఆర్థికసాయం అందించినట్లు జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డితెలిపారు. మండలంలోని వడిచర్ల గ్రామానికిచెందిన చిటుకుల సత్యనారాయణ గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధుడుతుండగా గతంలో ఇంటివద్ద పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. గురువారం హైదరాబాద్ నిమ్స్‌లో ఆస్పత్రిలో చేరగా ఖర్చుల నిమిత్తం భారస రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి పరామర్శించి వ్యాధికి తగిన వైద్యం అందించే విధంగా సహకరిస్తానని తెలిపి బాధతుడి భార్యకు రూ.25వేలు ఆర్థికసాయం అందచేశారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**పాలకుర్తి, అక్టోబరు 5 ప్రభాతవార్త :**



మండలం లోని నర్సింగాపురం తండా లక్ష్మినారాయణపురం దుబ్బతండా (బమ్మెర) నుంచి భారీ సంఖ్యలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంనరతి దయాకర్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, సీఎం కేసీఆర్‌ను మరోసారి అధికారంలోకి తీసుకరావడానికి తమవంతు కృషి చేయాలని ఆయన అన్నారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రారంభం

**తరిగొప్పుల, అక్టోబరు 5 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలో రూ.1.5కోట్ల నిధులతో నిర్మితమైన కస్తూర్బా గాంధీ బాలికల నూతన పాఠశాల వసతి భవనాన్ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు మెరుగైన విద్యను కస్తూర్బా గాంధీ పాఠశాల అన్ని వసతులతో అందిస్తుందని ప్రజలు దీనిని సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో మండల ప్రజలకు 30ఎకరాలలో నవోదయ పాఠవాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచ దేశాలు నివ్వరపోయేలా కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందిందని దీనిని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఓర్వలేకపోతున్నాయని మండిపడ్డారు. రాబోయే ఎన్నికలలో అనేక సంక్షేమ పథకాలను అందచేస్తున్న బారాస ప్రభుత్వాన్ని ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం జడ్పీటీసీ ముద్దసాని పద్మజ వెంకట్‌రెడ్డి మండల నాయకులతో కలిసి 26కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామెర ప్రభుదాస్,ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, పాఠశాల ఎస్ఓ జి.రజిత, డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్, జిపి సెక్రటరీ భాగ్యలక్ష్మి, భారాస మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, భూక్య జూంలాల్, అర్జుల సంపత్‌రెడ్డి సుధాకర్‌రెడ్డి, జొన్నగోని కిష్టయ్య, చెన్నూరి సంజీవ, అంకం రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ

## -ఝాన్సీరెడ్డి తలపెట్టిన గడపగడప కార్యక్రమంలో సంఘటన

**దేవరుప్పుల, అక్టోబరు 5 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామంలో గడప గడప కార్యక్రమంలో సభ ప్రాంగణంలో మంత్రి దయాకర్‌రావు చేసిన అభివృద్ధి పనులపై మాట్లాడుతున్న తరుణంలో బీఆర్ఎస్ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మధ్య మాట మాట పెరిగి ఘర్షణకు దారితీసిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. గడపగడప కార్యక్రమంలో భాగంగా ఝాన్సీ రెడ్డి గ్రామంలో పర్యటించిన అనంతరం సభ వేదికపై మాట్లాడుతుండగా అక్కడే ఉన్న బీఆర్ఎస్‌నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య మాట మాట పెరిగి ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరువురు పార్టీల కార్యకర్తలు ఒకరినొకరు తోపులాడుకున్నారు. దీంతో పరిస్థితి అక్కడ ఉద్రిక్తత నెలకొంది.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**జనగామ టౌన్, అక్టోబరు 5 ప్రభాతవార్త :**



టీఎస్‌పీఎస్‌పీ పేపర్ లీకేజీ, గ్రూప్1 రద్దుపట్ల సీఎం కేసీఆర్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని ఏబీవీపీ జనగామ ఆధ్వర్యంలో గురువారం జనగామ చౌరస్తాలో విద్యార్థులుపెద్దఎత్తున రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి దగ్ధం చేసినట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝూన్సీ తెలిపారు. ఈసందర్భంగా ఝూన్సీ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి, గ్రూప్ 1 పరీక్ష రద్దుకు సీఎం కేసీఆర్ నైతిక బాధ్యత వహిస్తు రాజీనామా చేయాలని, టీఎస్‌పీఎస్సీ తప్పిదాలకు బాధ్యులైన వ్యక్తులపై న్యాయవిచారణ జరిపి వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలని, అర్హులైన అనుభవం ఉన్న వ్యక్తులను సభ్యులుగా నియమించాలన్నారు. టీఎస్‌పీఎస్సీ కార్యకలాపాలు నిర్వహించడానికి అవసరమైనటువంటి సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించాలన్నారు. గ్రూప్1 పరీక్షను వెంటనే నిర్వహించి ఎలక్షన్లకంటే ముందే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, రాజకీయ పునరావాసన కేంద్రంగా కాకుండా అర్హులైన కార్యదర్శకత పాటించే అధికారులను నియమించాలన్నారు. టీఎస్‌పీఎస్సీ బోర్డు చైర్మన్, సెక్రటరీలను వెంటనే తొలగించి వారిని అరెస్టు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# తండాబాట కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

## - పల్ల సుందర్ రామిరెడ్డి

**దేవరుప్పుల, అక్టోబరు 5 ప్రభాతవార్త :**

మండలంలోని నీర్మాల గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈనెల 7వ తేదీన జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలపై 9న తొర్రూరులో జరిగే కేటీఆర్ సభ పనుల సన్నాహక సమావేశం నిర్వహించారు. 7వ తేదీ రోజున వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, తండాబాట కార్యక్రమం గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవం, బతుకమ్మ చీరల పంపిణీ, సింగరాజుపల్లి తుమ్మ గార్డెన్‌లో మహిళ సంఘాలకు డీసీసీ బ్యాంక్ చెక్కుల పంపిణీ కార్యక్రమ సభను విజయవంతం చేయాలని, యువత బైక్ రానయలీతో అధికసంఖ్యలో పాల్గొనాలని, 9న తొర్రూరులో జరిగే కేటీఆర్ సభకు ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు మండల యువజన నాయకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆదరించి గెలిపించండి అభివృద్ధికి కృషి చేస్తుంది

**- ములుగు ఎమ్మెల్యే సీతక్క**

**- గడప గడపకు కాంగ్రెస్**



**దేవరుప్పుల, అక్టోబరు 5 (ప్రభాతవార్త) :**
దేవరుప్పుల మండలం రామరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్–పల్లెపల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ములుగు నియోజకవర్గ శాసనసభ్యురాలు సీతక్క పాల్గొన్నారు. గ్రామ మహిళలు, కార్యకర్తలు ర్యాలీగా మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ 123సంవత్సరాల కాంగ్రెస్‌పార్టీ కాంగ్రెస్‌పార్టీగానే ఉందని, 20సంవత్సరాల కింద ఏర్పడ్డ టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారిందని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఇచ్చిన ఆరు గ్యారంటీ కార్డులను ప్రజల వద్దకు చేర్చుటలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్‌పార్టీ నినాదంతో కాంగ్రెస్ ప్రజాసంకల్ప యాత్ర ప్రారంభిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుల మీద కేసులు పెట్టి వివిధ రూపాలలో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని, బ్రిటీష్ వాడిని తరిమిన గడ్డ, రజాకార్లు దోపిడీదారులు, పెత్తందారులను తరిమిన గడ్డమీద ప్రజలు చైతన్యంతో ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రాబోతుందని చెప్పారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏమిచేయలేని మంత్రి దయాకర్‌రావు ములుగునియోజకవర్గానికి వచ్చినీతులు చెబుతాడని విమర్శించారు. తెలంగాణ ప్రాంత ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచినవన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే రాజకీయాలలోకి వచ్చిన ఝాన్సీ రాజేందర్‌రెడ్డిని దీవించాలన్నారు.

**- ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటోచూపిస్తా..: ఝాన్సీ రెడ్డి**

తెలంగాణ రాష్ట్రం కేవలం కల్వకుంట్ల కుటుంబంలో బంధీ అయ్యిందని, తెలంగాణ నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా తన కుటుంబంలో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పార్టీ ఆరు గ్యారంటీ కార్డులను వెంటనే అమలు చేస్తాం అని, పాలకుర్తి నియోజకవర్గంలో అనేక పర్యాయాలుగా ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న దయాకర్ ఒక ప్రభుత్వ జూనియర్ కాలేజీ గానీ డిగ్రీ కాలేజీగానీ నిర్మించలేదని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే నాకు వచ్చే ఎమ్మెల్యే జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగిస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీకే గ్యారంటీ లేదు కాంగ్రెస్‌పార్టీ గ్యారంటీలకు ఏంగ్యారంటి ఉంటుందని మాట్లాడుతున్నారు గ్యారంటి లేని పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, పదిసంవత్సరాలకే పార్టీ పేరు మార్చుకున్న గ్యారంటి లేని పార్టీ ఏదైనా ఉందా అంటే అది బీఆర్ఎస్ పార్టీనే అన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి, మంగ్యానాయక్, నల్ల శ్రీరాములు, సురేష్‌బాబు, నిరంజన్‌రెడ్డి, మనోహర్, కుమారస్వామి, రాజేష్‌నాయక్, అనూష, తార పాల్గొన్నారు.

# నాకు మరోసారి అవకాశం ఇవ్వండి

**- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**



**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 5 (ప్రభాతవార్త) :**
తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని కోమటిగూడెం, రంగరాయగూడెం, సముద్రాల, ఇప్పగూడెం, అక్కపల్లి గూడెంలో ఏర్పాటు చేసిన గ్రామ ఆత్మీయ సమావేశంలో కడియం మాట్లాడారు. రెండు మాసాలలో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. తాను గతంలో 13సంవత్సరాలు మంత్రిగా చేసినప్పుడు ఐదు గ్రామాలు కోమటి గూడెం, రంగరాయగూడెం, బోయినిగూడెం, సముద్రాల నరగామాలు జనగామ నియోజకవర్గంలో ఉన్నాయని తెలిపారు. తనను గెలిపిస్తే ఐదుసంవత్సరాలు అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అందుకే గ్రామ గ్రామాన ఆత్మీయ సమావేశం దనకరవా పరివయాలు చేసుకుంటున్నాని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో వెనుకబడిన గ్రామాలైన కోమటిగూడెం, బోయినిగూడాన్ని దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా బోయినిగూడెంను జీపీ చేయడానికి కృషిచేస్తానన్నారు. ఆరుమాసాలలో కోమటిగూడెంలో పోస్టాఫీసు ఏర్పాటు చేయిస్తానని, కమ్యూనిటి హాల్ సంవత్సరంలోపు పూర్తి చేస్తానని తెలిపారు. నిజాయితీగా పనిచేస్తానన్నారు. కోమటిగూడెం, బోయినిగూడెంలో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సీఎం కేసీఆర్ పల్లెలు పచ్చగా ఉండాలని ఆలోచించి వ్యవసాయానికి పెద్దపీట వేయడం జరిగిందని, కాంగ్రెస్ పాలిత ప్రాంతాలలో మనరాష్ట్రంలోని పథకాలు అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 44లక్షల ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరుహామీలను కర్ణాటకలో అమలు చేస్తుందా అనిప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులను ఓట్లకు వచ్చినప్పుడు నిలదీయాలన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే కడియం మార్కు అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, సర్పంచ్‌లు గూడూరు అశోక్, అనుమాల మల్లేశం, జక్కుల పరుశరాములు, ఎంపీటీసీ నెలమంచ శైలజ అజయ్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఇమ్మడి ప్రసాద్, మాజీ సర్పంచ్ రమేష్, టి.కుమారస్వామి, జిల్లా నాయకులు తోట వెంకన్న, పల్లె రవీందర్, గొడిశాల విజేందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 5 (ప్రభాతవార్త) :**
నియోజకవర్గ కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో విశ్వనాథపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు 200మందిని ఇందిర కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు సుభాష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, విశ్వనాథపురం గ్రామశాఖ అధ్యక్షులు అక్కిరెడ్డి సంపత్‌రెడ్డి, శివరాత్రి ఎల్లయ్య, అనుమల కుమారస్వామి, బత్తిని ఎల్లయ్య, వడ్లకొండ కొమురయ్య, కట్ట లక్ష్మీనారాయణ, బత్తిని నరేష్, దాసి సంపత్, ములుగురి శ్రీనాథ్, అక్కిరెడ్డి రాంరెడ్డి, చిల్లగాని వెంకటేశం, ఒర్సు గంగయ్య, వడ్లకొండ కుమారస్వామి, పచ్చిమడ్ల రవి, కట్టబుచ్చయ్య, బొర్ర కొమురయ్య, దాసి బాలయ్య, ములుగురి ఎల్లయ్య, బత్తిని కుమారస్వామి, నిమ్మ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# మరిచిపోయిన సెల్‌ఫోన్‌ను అప్పగించిన పోలీసులు

**జనగామ టౌన్, అక్టోబరు 5 (ప్రభాతవార్త) :**



జనగామ జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో తాను కూర్చున్న బెంచిపక్కన సెల్‌ఫోన్ పెట్టి వాష్‌రూమ్‌కు వెళ్లి వచ్చి చూడగా సెల్‌ఫోన్ కనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు. తక్షణమే స్పందించిన పోలీసులు చాకచక్యంగా సెల్‌ఫోన్ తీసిన వ్యక్తిని సీసీ పుటేజ్‌లో గమనించి అతని నుంచి సెల్‌ఫోన్‌ను బాధితుని అప్పగించిన సంఘటన బుధవారం జరిగింది. సంఘటనకు సంబంధించి సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం గానుగుపహాడ్ గ్రామానికిచెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి బస్సుకోసం ఎదురుచూస్తూ బెంచిపై కూర్చున్న క్రమంలో తన సెల్‌ఫోన్‌ను అక్కడే మర్చిపోయి వాష్‌రూమ్‌కు వెళ్లాడని తెలిపారు. కాగా, అదే సమయంలో మరో ప్రయాణీకుడు బెంచిపై ఉన్న సెల్‌ఫోన్‌ను తీసుకుని స్విచ్ ఆఫ్‌చేసి తన జేబులో వేసుకుని సూర్యాపేటకు వెళ్లే పల్లెవెలుగు బస్సులో ప్రయాణం సాగించినట్లు తెలిపారు. వెంటనే బాధితుడు శ్రీనివాస్ పక్కనే ఉన్న పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా స్పందించిన ఎస్ఐ మాచర్ల శ్వేత, క్రైం కానిస్టేబుళ్లు బూడిద కరుణాకర్, తాండ్రు రామన్నలు 20నిముషాల వ్యవధిలో సీసీకెమెరాల ఫుటేజీని పరిశీలించి ప్రయాణీకుడు సూర్యాపేట వెళ్లే బస్సులో ప్రయాణిస్తున్నాడని తెలుసుకున్న ఎస్ఐ శ్వేత ఆర్టీసీ ప్రైవేటు బస్సునంబర్ తనసెల్ ఆప్‌లో చూసి బస్సు యజమానికి ఫోన్‌చేసి అతడినుంచి సదరు బస్సుడ్రైవర్‌నెంబర్‌ను తెలుసుకుని డ్రైవర్‌కు సమాచారం అందించగా అప్పటికే దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామానికి బస్సు చేరుకోగా ధర్మాపురం గ్రామానికి వెళ్తున్న సదరు ప్రయాణీకుడి నుంచి బస్సుడ్రైవర్ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గురువారం పోలీస్ కమాండ్ కంట్రోల్‌రూమ్‌లో ఎస్ఐ మాచర్ల శ్వేత బాధితుడు శ్రీనివాస్‌కు సెల్‌ఫోన్‌ను తిరిగి అప్పగించారు. దీంతో బాధితుడు శ్రీనివాస్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియచేశారు. సెల్‌ఫోన్ మరిచిపోయిన వ్యక్తికి ముషాల వ్యవధిలోనే తిరిగి అప్పగించడంపట్ల డీసీపీ సీతారాం, ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ లు ఎస్ఐ మాచర్ల శ్వేత, క్రైం కానిస్టేబుళ్లు బూడిద కరుణాకర్, తాండ్రు రామన్నలను అభినందించారు.

# భవ్యశ్రీ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి

**జఫర్‌గడ్, అక్టోబరు 5 (ప్రభాతవార్త) :**



ఇంటర్ విద్యార్థిని భవ్యశ్రీ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని మండల అధ్యక్షులు యాకన్న రాథోడ్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని భవ్యశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ భవ్యశ్రీ ఘటనలో ఉన్న వారిని ప్రభుత్వం ఇంకా ఎలాంటి శిక్షలు వేయకుండా ఉండడం అనేది సిగ్గుచేటు అన్నారు. నిందితుల మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని, అలాగే మళ్లీ ఏ అమ్మాయికి ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త తీసుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. మండల కార్యదర్శి అరుణ్, కళాశాల అధ్యక్షులు తేజు, మండల నాయకులు రవళి, జాను, అరుణ్‌కుమార్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గ్రామ స్వరాజ్య స్థాపన కోసం ప్రభుత్వం కృషి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-రూ.1.30కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

చిట్యాల, అక్టోబర్ 5, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను సహకారం చేసేందుకు గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని భూపాల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని జడల్‌పేట, తిరుమలా పురం గ్రామ శివారు రామచంద్రాపురం, నావాబుపేట గ్రామాలలో రూ.1.30కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ. .తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామాలలో పట్టణాలకు ధీటుగా అనేక పనులను చేపడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తుందని చెప్పారు. అంతర్గత రోడ్ల నిర్మాణంతో పాటు సైడ్ కాలువలను నిర్మించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జడల్‌పేట గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డు వెంట సైడ్ కాల్వల నిర్మాణం కోసం రూ.50లక్షల నిధులను కేటాయించడం జరిగిందని చెప్పారు. తిరుమలాపురం గ్రామ శివారు రామచంద్రాపురంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.10లక్షలను మంజూరు చేశామన్నారు. నవాబుపేట గ్రామంలో రూ.70లక్షల నిధులతో సీసీ రోడ్లు, సైడ్ కాలువ నిర్మాణం కోసం మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పనులను వెంటనే ప్రారంభించి పూర్తి



చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం నవాబుపేట గ్రామంలో జడ్పీటీసీ గొర్రె సాగర్ రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న గౌడ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతీ ఆవరణలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎంపిడిఒ రామయ్య, పిఆర్ ఏఈ రవికుఆమర్, ఎంపిఓ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, సర్పంచ్‌లు కామిడి రత్నాకర్ రెడ్డి, ఎండి హబ్రాబేగం, కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కూర మహిపాల్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చిలుముల వసంత-రమణాచారి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మడికొండ రవీందర్ రావు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కోల్‌బెల్ట్, అక్టోబర్05, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య కోరారు. గురువారం కేటికే 1వ గనిలో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్‌లో కోతులు ఈత కొడుతున్నందున వాటర్ కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, కార్మికులకు మంచి నీటిని గని వద్ద అందించాలని కోరారు. ఆయన వెంట నాయకులు ఎన్ సదానందం, గౌరిపతిశర్మ, కనకయ్య, మల్లారెడ్డి, కొచ్చేర్ల రవికుమార్, మొగిలి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతో మట్టి లింగాల తయారీ

భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త



సుప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన కాశీ విశ్వేశ్వరుని సన్నిధిలో కార్తీక మాసం నందు దివ్య మంగళవారం జరుగనున్న కోటి పార్థీవ లింగార్చనలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చెల్పూర్, కేటీపీపీ, గొర్లవీడు గ్రామానికి చెందిన మహిళా భక్తులు మట్టితో లింగాలను తయారు చేశారు. అత్యంత భక్తి శ్రద్ధలతో కోటి లింగాలకు అవసరమైన మట్టి, వస్తు సామాగ్రి కాశీ పుణ్య క్షేత్రం నుండి రాగా మహిళలు భక్తి పారవశ్యంతో తయారు చేసి కాశీ క్షేత్రంకు పంపటం కోసం ముందుకు వచ్చారు. నాగలక్ష్మి, రామదాసు తిరుపతమ్మ, కంచనపల్లి ఝాన్సి, సౌజన్య, కొండ సాహితి, గంపల సరిత, అనిత, లత, రేగూరి లతాశ్రీవాణి, పొనగంటి స్వాతి, రాసమదుగు పద్మ, శాంత, శిరీష, సాయిశైలజశ్రీ, వీరమనేని మమత, ఎర్రబెల్లి కవిత, కడారి రేఖ, కళ్యాణి, ఒరుగంటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వంట కార్మికుల సమస్యలు పట్టని ప్రభుత్వం

భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త

నిరవధిక సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమైందని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ ఆరోపించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డీఈఓ, ఎంఈఓ కార్యాలయాల ముందు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో వంటలు చేసి వండి పెడుతున్న కార్మికులకు బిల్లులు చెల్లించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా బడ్జెట్ విడుదల చేస్తున్నారే తప్ప కార్మికుల అకౌంట్లో డబ్బులు వేయటం లేదని మండిపడ్డారు. 13 రోజుల నుండి నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించటం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుగు రమేష్, వరలక్ష్మి, స్వర్ణలత, మల్లమ్మ, రాజేశ్వరి, భవాని, భాగ్య, రజని, రజిత, సుగుణమ్మ, పుష్ప, పద్మ, సరోజన తదితరులు పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి..అండగా ఉంటా...

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

మొగుళ్లపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త



వచ్చే శాసనసభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఆశీర్వదించండి..అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, నూతన గ్రామ పంచాయతీల భవనాలు ప్రారంభం, మహిళలకు బతుకమ్మ చీరలు, కుట్టు మిషన్‌లు, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశిష్షులతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టడం జరిగిందని తెలిపారు. దేశంలోని ఏరాష్ట్రంలో ప్రవేశపెట్టనన్ని సంక్షేమ కార్యక్రమాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పాలనను ముఖ్యమంత్రి కేసిఆర్ అందిస్తున్నారన్నారు. పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి యార సుజాత-సంజీవరెడ్డి, జడ్పీటీసీ జోరుక సదయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ సంపెల్లి నర్సింగరావు, చిట్యాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోడారి రమేష్ యాదవ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువ అన్నారెడ్డి, తహశీల్దార్ సునీత, ఎంపిడిఒ కృష్ణవేణి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఎన్నికల వాయిదాకు యత్నాలు

**నేడు నామినేషన్ వేయనున్న ఏఐటీయుసి**

**వెల్లడించిన కొరిమి రాజ్‌కుమార్**

భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త



సింగరేణిలో ఎన్నికలను వాయిదా వేయాలని లక్షల రూపాయలు ఖర్చు చేసి సుప్రీంకోర్టు న్యాయవాది అరవింద్ సూద్‌ను యాజ మాన్యం పిలిపించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్ (ఏఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఆరోపించారు. భూపాలపల్లిలో గురువారం ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఎన్నికలు వాయిదా వేయాలని 12 సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయని, అంతేకాక తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున వాయిదా వేయాలని, సింగరేణి ఏరియాల్లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో శాంతిభద్రతల సమస్య ఉన్నందున ఎన్నికలు నిర్వహించలేమని తెల్పి చెప్పిందన్నారు. ఏఐటియుసి తరపున వాదించిన అడ్వకేట్ విద్యాసాగర్ వాదిస్తూ అన్ని సంఘాలు ఎన్నికల కొరకు ఒప్పుకున్న తర్వాతనే ఎన్నికల చీఫ్ కమీషనర్ శ్రీనివాసులు రిటర్నింగ్ అధికారిగా నియమించటం జరిగిందని అన్నారు. ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టును కోరగా ఈనెల 11కు వాయిదా వేసిందన్నారు. కావున ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల ప్రక్రియ ఆగదని ఏఐటియుసి షెడ్యూల్ ప్రకారం శుక్రవారం నామినేషన్ వేస్తుందని ప్రకటించారు. కావున ఎన్నికల విషయంలో కొన్ని కార్మిక సంఘాలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మరాదని రాజ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

## దొంగతనం చేసి దొరికిపోయారు.!

**- గత నెలలో జరిగిన చోరీలో ముగ్గురి అరెస్ట్**

**- వెల్లడించిన డీఎస్పీ అద్లూరి రాములు**

భూపాలపల్లి రూరల్, అక్టోబరు 5, ప్రభాతవార్త:

ఈజీ మనీకి అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతూ ఓ షాపులో దొంగతనం చేసి.. మళ్లీ అదే షాపులో దొంగతనం చేసేందుకు యత్నించిన ముగ్గురు పోలీసులకు దొరికిపోయారు. వారిని అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. భూపాలపల్లి ఠాణాలో సీఐ రాంనర్సింహారెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో భూపాలపల్లి డీఎస్పీ అద్లూరి రాములు వివరాలు తెలిపారు. ఆగస్టు 8వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మెయిన్ రోడ్డులో గల సాయి మౌనిక జువెల్లరీ షాపులో బంగారం కొనుగోలు చేస్తామని ఖమ్మం జిల్లాకు చెందిన బొజ్జగాని దీనమ్మ, బొజ్జగాని నాగేంద్రమ్మలు వెళ్లారు. బంగారాన్ని చూసి.. ఆ షాపు యజమాని కోరిక నవీన్‌కుమార్ గమనించకపోవడంతో ఒక జత కమ్మల బుట్టలు, ఒక జత హ్యాంగింగ్స్ కలిపి 7 గ్రాముల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఆ తదుపరి మరల బుధవారం మళ్లీ దొంగతనానికి యత్నించారు. దీంతో ఆ షాపు యజమానికి అనుమానం వచ్చి వివరాలు ఆరా తీయగా ఇరువురు మహిళలు, వారి వెంట ఉన్న కారు డ్రైవర్ మామిడి సాయిచరణ్‌లు పారిపోయారు. గురువారం భూపాలపల్లి సీఐ, ఎస్సైలు, సిబ్బంది కమలాపూర్ క్రాస్ సమీపంలోవాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించారు. ఆ వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. దీంతో ఇద్దరు మహిళలు, కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద ఉన్న రూ. 4880, షిఫ్ట్ డిజైర్ కారు, వీవో కంపెనీ మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్సైలు శ్రావణ్‌కుమార్, సంధ్యారాణితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ టికెట్ నాదే

## -ప్రచారం కోసం నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలి-ఆదివాసి రాష్ట్ర చైర్మన్ బెల్లయ్యనాయక్



మహబూబాబాద్, ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మహబూబాబాద్ అసెంబ్లీ టికెట్ నాకే దక్కుతుందని అందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారానికి సిద్దంగా ఉండాలని ఆదివాసి రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ పాలనపై ప్రజలు విసుగుచెందారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గిరిజన సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే పూర్తి బాధ్యత నాదేనని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై చైతన్యం కలిగించాలన్నారు. ఇటీవల జాతీయ కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ విడుదల చేసిన ఆరు గ్యారెంటి పథకాలను ఇంటింటికి గడపగడపకు చేరే విధంగా కార్యకర్తలు కృషిచేయాలన్నారు. తెలంగాణవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులను ఇంకా అధికారికంగా ప్రకటించలేదని స్క్రీనింగ్ కమిటీ పరిశీలన తర్వాత ఈ నెల 11 లేదా 12న ప్రకటించే అవకాశం ఉందని పేర్కొన్నారు. నాయకులు ఎవరు అపోహలకు గురికాకుండా ఉండాలన్నారు. సెంట్రల్ కమిటీ వారు సింగిల్ నామినేషన్ వేసిన నియోజకవర్గాల్లో మొదట అభ్యర్థులను ప్రకటించి మిగిలనవి తదనంతరం ప్రకటిస్తారన్నారు. సోషల్ మీడియాల్లో ఎవరికి తోచిన విధంగా టికెట్లపై ప్రకటనలు చేసుకుంటున్నారని పార్టీ నాయకులు, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. ప్రజల అభిప్రాయాలు, నాయకుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతనే అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లు అసత్య ప్రచారాలు మానుకోవాలని, మరిపెడలో 100పడకల ఆసుపత్రి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన హరీష్‌రావు ఇక్కడ కాంగ్రెస్‌పార్టీ వచ్చిపోయిందని అనడం అస్యాస్పదంగా ఉందన్నారు. గత 40సంవత్సరాల నుండి బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన రెడ్యానాయక్ పరిపాలించాడని ఇప్పటివరకు ఆసుపత్రిని నియోజకవర్గానికి తెలేకపోయాడని శిలాఫలకం వరకే మీ పని అని దాన్ని పూర్తి చేసేది మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓట్లు కోసమే కొత్త డ్రామాకు తెరతీస్తున్నారని మండిపడ్డాడు. నీ పక్కనే కూర్చోబెట్టుకొని నీతి కథలు చెబుతున్నారు.. డోర్నకల్ ఎమ్మెల్యే ఇసుకదందా చేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నీకు పార్టీలోకి రాకముందు రబ్బర్‌చెప్పులు, ట్రంకు పెట్టె ఉండేదని ఇప్పుడు వేల కోట్లు ఎలా వచ్చాయని ఇవ్వన్ని లంచాల రూపంలోనే సంపాదించారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నువ్వు పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టె దొరకలేదా విద్యార్థులను రెచ్చగొట్టి నువ్వు పక్కకు తొలిగి ఈ రోజు 1200మంది విద్యార్థుల బలిదానాలకు కారణం నువ్వే అని ఆ 1200మంది కుటుంబాల్లో ఏ ఒక్కరినైనా ఆదుకున్నావా అని నిలదీశారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు కాకముందే అంతంత మాత్రంగానే ఉండేదని ఇప్పుడు ఎమ్మెల్యే అయిన తర్వాత ఒక్కో ఎమ్మెల్యే వేల కోట్లు సంపాదించారని అవి ఎలా వచ్చాయని అంత అవినీతితోనే సంపాదించారని మండిపడ్డాడు. మన దగ్గర ఉన్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు భూమి ఎక్కడ కనబడితే అక్కడ గద్ద కొడిపిల్లను లాక్కెళ్లినట్లు లాగుతుడున్నాడన్నారు. ఇతను ఎమ్మెల్యే కాకముందు ఇతని ఆస్తులెంతో ఇప్పుడు ఆస్తులు ఎంత ఉన్నాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన సమావేశంలో మంత్రి దయాకర్‌రావు ఎలక్షన్ల కోడ్ వస్తుందని శిలాఫలకాలు వేస్తే సరిపోతుందని చెప్పకనే చెప్పాడన్నారు. ఇప్పటికైనా బిఆర్‌ఎస్ దొంగలముఠాకు రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎస్టిసెల్ రాష్ట్ర కోర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి గుట్టయ్య, ఆరెందుల వెంకటాచారి, రాంచంద్రు, పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు ఉద్యమకారుల ఉసురు తగులుతది



బయ్యారం అక్టోబరు 5(ప్రభాతవార్త :

నీళ్లు నిదులు నియామకాల కోసం 2001నుండి 2014వరకు మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధన కోసం 1200వందలమంది అమరులైనారని,ఎందరో జైళ్ల పాళ్ల పోలీసుల లాఠీదెబ్బలు అనేక నిర్బందాల మద్యతెలంగాణ తెచ్చుకుంటే కెసిఆర్ సియం అయ్యాడని కాని ఉద్యమకారులను విస్మరించాడని కెసిఆర్‌కు ఉద్యమకారుల ఉసురు తగలక మానదని నాటి ఉద్యమకారులు తీవ్ర అవేదనతో అన్నారు.గత 3రోజులుగా మండల కేంద్రంలో రిలేనిరహార దీక్షలుచేపట్టారు .ఈసందర్బంగా నాటి ఉద్యమకారుడు రెంటాల బుచ్చిరెడ్డిమాట్లాడుతూ కెసిఆర్ వల్ల తెలంగాణ రాలేదని తెలంగాణ ఉద్యమకారుల తెగింపు బలిదానాలవల్ల మాత్రమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ఉద్యమకారులకు నెలకు 25వేల రూపాయలపెన్షన్ ఇవ్వాలని ఉద్యమకారుల పిల్లలకు ఉచిత వైద్యం అందించాలని భూమిలేని ఉద్యమ కారులకు250గజాల స్థలం 5లక్షలరూపాయలతోపాటు డబుల్ బెడ్‌రూం ఇవ్వాలని డిమాండ్ చేశారు.గురువారం చేపట్టిన ఈ దీక్షల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అడిదెల వీరభద్రం,నాయిని శ్రీనివాస్‌రెడ్డి, గోవగానివెంకన్న,వన్నం రామారావు,బానోత్ మోహన్‌జీ, కోడిశ్రీనివాస్, కాసం ఉప్పల్‌రెడ్డి, మీసాలవెంకటయ్య, తంగేళ్ళపల్లి వీరభద్రం,దుండిరాజు, నిమ్మరబోయిన కనకయ్య, భయ్యగళ్ళశ్రీను, కుక్కల శరబందు,గుండాగాని రామనాథం,అవులలింగయ్య,గుండాలశ్రీనివాస్,జెల్లి ,నకిరయాదగిరి ,కాడబోయినవెంకన్న,అవిరే నారాయణ,వెంకట్‌నారాయణ,పిట్టలవీరన్న,మెగరబోయిన శ్రీను,ఎకాంబరం ,గుగులోత్‌భద్రు, ఉప్పలయ్య,మదార్,బయగలశ్రీను,నిమ్మరబోయినవెంకన్న,కుక్కల ఎల్లయ్య శిద్రబోయిన శ్రీను,వెంకన్న, బాస్కర్,గుండ్లబాబు, సప్పావత్ బాస్కర్,గద్దం వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

# మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

దేవరుప్పుల, అక్టోబరు 5 (ప్రభాతవార్త :

మండలంలోని నల్లకుంట తండా గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నల్లకుంట తండా గ్రామానికిచెందిన గ్రామ వార్డు సభ్యులు, బానోతు సుందర్, గ్రామ యూత్ అధ్యక్షుడు నర్సింహ్మా, బిచ్య, రవి, లక్ష్మణ్, నరసింహ, దేవ, చంద్రు, రమేష్,సాయిలుతోపాటు మరికొంతమంది రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్బంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి శాయశక్తులా కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం, గ్రామం అభివృద్ధి జరిగిందన్నారు. మంత్రి దయాకర్‌రావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తాం అన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## దరఖాస్తుల స్వీకరణ

మరిపెడ, అక్టోబర్05, ప్రభాతవార్త

దాశరథి ఉత్పత్తిదారుల కంపెనీలో సీఈవోగా ఉద్యోగానికి ధరకాస్తులను స్వీకరిస్తున్నట్లు ఏపిఎం రాములు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉద్యోగానికి చిన్నగూడూరు, మరిపెడ, డోర్నకల్ మండలాల పరిధిలోని యువతీయువకులు అర్హులన్నారు. బి.ఎస్‌సి అగ్రికల్చర్ డిగ్రీ, డిప్లొమా ఆపై చదివిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. టూవీలర్ ఉండి కంప్యూటర్ పరిజ్ఞానం, బిజినెస్ స్కీల్, వ్యవసాయ అనుభవం కలిగి ఉండాలన్నారు. ఈ నెల 9సాయంత్రం ఐదులోపు ప్రగతి మండల సమైక్య డోర్నకల్ నందు ధరఖాస్తు చేయాలని తెలిపారు.

## స్వామినాధన్ ఆశయాలను కొనసాగిద్దాం



కురవి, అక్టోబర్05, ప్రభాతవార్త

వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాధన్ ఆశయాలను కొనసాగించాలని రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి నల్లపు సుధాకర్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో స్వామినాధన్ సంస్మరణసభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పలుమాల వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ స్వామినాధన్ సిఫార్సులను పాలకులు అమలు చేయాలని 1965లో దేశంలో కరువు బాగా ఏర్పడిందని ఆ సమయంలో స్వామినాదన్ దేశ ప్రజల ఆకలి తీర్చడం కోసం గోదుమ, జొన్న, వరి దాన్యాలను కనుగొన్నాడని అటువంటి మహనుబావుని ఆశయాల కోసం మనం అందరం కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్సూర్, సిఐటియు నాయకులు పొతిగంటి మల్లయ్య, కిషన్‌నాయక్, మల్లయ్య, బత్తుల వెంకన్న, శ్రీను, రాజునాయక్, పాశం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలి



కురవి, అక్టోబర్05, ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన కార్మికులకు గత 20నెలల నుండి పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సమ్మెలో పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికులకు మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికులందరు సంఘటితంగా ప్రతిఘటిస్తే ఎలాంటి సమస్యలనైనా పాలకవర్గాల మెడలు వంచి సాదించుకున్న చరిత్ర కార్మికులకు ఉందని గుర్తుచేశారు. గతంలో వారికి పెంచిన వేతనాన్ని కూడా వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లయ్య, పగిళ్లపల్లి లక్ష్మి, వెల్లాట్ల సువర్ణ, గోపమ్మ, రాధిక, సుమలత, విజయ, కమల, కళ్యాణి, రమణ, సరస్వతి, జ్యోతి, వణిజ, జయ, రమణ, తార, సోని, వంగ రమణ పాల్గొన్నారు.



# కేసీఆర్ పాలనలో సంక్షేమం,అభివృద్ధిః డాక్టర్ సీతామహాలక్ష్మి

## వివిధ గ్రామాల్లో చీరల పంపిణీ



**నెల్లికుదురు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

కేసీఆర్ ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని వావిలాల, ఆలేరు, నరసింహుల గూడెం, కాస్వతండ, బంజర,లక్ష్మీపురం గ్రామ పంచాయతీల్లో బతుకమ్మ చీరెల పంపిణీ, గృహలక్ష్మి పట్టాలు,యువకులకు క్రీడా కిట్‌లను స్థానిక జడ్పీటీసీ మేఘపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... దేశ చరిత్రలోనే ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు.తెలంగాణలో మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని,మానుకోట నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు.గతంలో ఉన్న మానుకోటకు నేడు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అభివృద్ధి చేసిన మానుకోటను ప్రజలు చూశారని,రాబోవు రోజుల్లో నియోజకవర్గ ప్రజలు శంకర్‌నాయక్‌కు బ్రహ్మరథం పడుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషాద్రి,మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్ ,రైతు బంధు జిల్లా,మండల కోఆర్డినేటర్లు బాలాజీ నాయక్,కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిటీసీ,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అనిల్‌గౌడ్, బీముడు, ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ చైర్మెన్ సోమేశ్వర్‌రావు, సర్పంచ్‌లు బొల్లెపల్లి శ్రీనివాస్, కాలేరు శ్రీవేణి, ఎల్లూరి ఉప్పలయ్య, బుజ్జి వెంకన్న, చిర్ర లక్ష్మి, నారాయణరెడ్డి,ఎంపిటీసీలు క్రిష్ణయ్య, ఎర్ర మహేష్, మద్దెల రాజేష్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సీఎం కేసిఆర్, గండ్ర చిత్రపటానికి పాలాభిషేకం

**టేకుమట్ల, అక్టోబర్ 05, ప్రభాతవార్త**



టేకుమట్ల ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టేకుమట్ల రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగు పై ఉన్న బ్రిడ్జి గతంలో కురిసిన భారీ వర్షాల వలన వరదలు పెరిగి బ్రిడ్జి కూలిన సంగతి తెలిసిందే. బ్రిడ్జి కూలడం వలన మండల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని గమనించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావుకు విన్నవించగా మూడు నెలలు గడవక ముందే సుమారు ఐదు కోట్ల రూపాయలతో బ్రిడ్జి పునరుద్ధికరణ పనులు మంజూరు చేసినందుకు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి, టేకుమట్ల మండల నాయకులు ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపిటిసిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చదువు మధుర మహేందర్‌రెడ్డి, పొలాల సర్వోత్తం రెడ్డి, బిల్లాకంటి ఉమేందర్‌రావు, నందిగొండ శోభ మైపాల్‌రెడ్డి, అడగాని లత రామారావు, ఎంపిటిసిలు పింగిలి వెంకటేశ్వర్‌రెడ్డి, వజ్రమ్మ సారయ్య, మండల రైతు సమితకో- ఆర్డినేటర్ కూర సురేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, తోట గట్టయ్య, తుమ్మేటి సురేందర్ రెడ్డి, చిలుక మల్లయ్య, కుర్రె మల్లయ్య, పసరగొండ లక్ష్మణ్, బొద్దు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణి

**టేకుమట్ల, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడపడుచులకు దసరా కానుకగా అందించుటకు బతుకమ్మ చీరల కార్యక్రమం చేయగా. గురువారం టేకుమట్ల ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డిపేట, ఆరెపల్లి, దుబ్యాల, మందలూరిపల్లి, వెల్లంపల్లి, గుమ్మడవెల్లి, కుందనపల్లి, ఏంపేడు, గ్రామాల్లో చీరల పంపిణీ చేసి అనంతరం వారు మాట్లాడుతూ. తెలంగాణ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించుకునే అతిపెద్ద పండుగ బతుకమ్మ, దసరా పండుగ కాగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు చీరను అందించడం జరుగుతుంది అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు క్రీడల్లో రాయించాలని ఉద్దేశంతో క్రీడా కిట్లను క్రీడాకారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడివో అనిత, ఎంపిఓ సురేష్, రాఘవరెడ్డిపేట గ్రామ సర్పంచ్ చదువు మధుర మహేందర్ రెడ్డి, ఆరెపల్లి గ్రామ సర్పంచ్ సుజాత రమేష్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.



## విద్యకు అత్యధిక ప్రాధాన్యత

### -గ్రామీణ ప్రాంతాలకు గ్రంధాలయ సేవలు

**మణుగూరు,అక్టోబర్05,ప్రభాతవార్త.**

రాష్ట్రప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రభుత్వవిప్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు.గురువారం ఆయన మండలంలోని గుట్టమల్లారం గ్రామంలో 5కోట్ల రూపాయల అంచనావ్యయంతో నిర్మించనున్న ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ గర్ల్స్ నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.ముత్యాలమ్మనగర్‌లో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన లైబ్రరీ బిల్డింగ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించాక సీఎం కేసీఆర్ గ్రంధాలయశాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, గ్రంధాలయ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే కేసీఆర్ లక్ష్యమన్నారు.ఎస్టీ ఎస్సీ బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసి మధ్యతరగతి పిల్లలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ కార్యకర్తలకే వర్తిస్తున్న సంక్షేమ పథకాలు

**మణుగూరు,అక్టోబర్05,ప్రభాతవార్త.**




రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే దక్కుతున్నాయని,దళితబంధు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ధనబంధుగా మారిందని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు.గురువారం సీపీఎం పార్టీ కార్యాలయంలో నిమ్మల వెంకన్న అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు లబ్దిదారులను గ్రామసభల్లో ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక పార్టీ ప్రజాప్రతినిధుల సమక్షంలో లబ్దిదారులను ఎంపికచేయడంతో అర్హులైన లబ్దిదారులు నష్టపోతున్నట్లు తెలిపారు.దళితబంధుకు ఒక్కొక్కరి దగ్గర రెండు నుండి మూడులక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు.గృహలక్ష్మి పథకం అర్హులైన పేదలందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసిబ్బంది కొరతవల్ల గ్రామాలలోని ప్రజలు విషజ్వరాలతో మూలుగుతున్నారని గ్రామాలలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో కొడిశాల రాములు,పాయం నర్సింహారావు,గంప గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల సంచారం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతోంది

### -గేదెను ఢీ కొని యువకుడికి తీవ్ర గాయాలు

**మణుగూరు రూరల్,అక్టోబర్ 05 ప్రభాతవార్త:**



మణుగూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో మూగజీవాల సంచారం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతోంది. సుర్క్షాబస్టాండ్ నుండి ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి వరకు రోడ్లపై పశువులు యథేచ్ఛగా తిరుగుతుడటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.. ఇందులో మూగజీవాలు మృత్యువాత, గాయాలపాలవుతుండగా..వాహనదారులు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలవుతున్నారు. బుధవారం రాత్రి సమయంలో మణుగూరు చేపల మార్కెట్‌కు చెందిన యువకుడు ద్విచక్రవాహనంపై వస్తుండగా సాయిబాబు ఆలయం సమీపంలో గేదె అడ్డు రావడంతో దానిని తప్పించబోయి కిందపడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు పక్కనే ఉన్న వందపడకల ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించారు. అదృష్టవశాత్తు వెనుక నుంచి ఎలాంటి వాహనాలు రాకపోవడంతో గాయాలతో బయట పడ్డాడు. రాత్రి సమయంలో ఆవులు,గేదెలు రోడ్డుపై అడ్డంగా పడుకొని ఉండటం, పశువుల ఆస్పత్రి,సాయిబాబా టెంపుల్ ప్రాంతాల్లో కారుచీకటిగా ఉండటంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పశువులను రహదారిపై వదలకూడదని, మూగజీవాలు రోడ్లపై సంచరిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసు వారు హెచ్చరించిన పశువుల యాజమాన్యం పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైన సంబంధిత అధికారులు, జంతుప్రేమికులు స్పందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే వస్తుంది

గంగారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే వస్తుందని రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్‌రెడ్డి అన్నారు. గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో గురువారం నిర్వహించిన బిఆర్ఎస్‌పార్టీ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ములుగు నియోజకవర్గం నుండి కూడా బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. నమ్మకం లేని గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి తామే అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారని, అది జరగని పని అని అన్నారు. ఆపార్టీ సిఎం అభ్యర్థి ఎవరో వారికే ఇప్పటి వరకు స్పష్టత లేదని ఇక వారు ప్రకటించిన హామీలో ఏం స్పష్టత ఉంటుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి కుటుంబం ఏదో విధంగా లబ్ది పొంది ఉందని, రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, కొత్తగూడ మండల అధ్యక్షుడు కొమ్ముబోయిన వేణు, అధికార ప్రతినిధి నెహ్రూనాయక్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య, దుర్గం సమ్మయ్య, సర్పంచ్ సుగుణలక్ష్మయ్య, బాల కృష్ణ, ఈసం కాంతారావు పాల్గొన్నారు.






# గ్రామాల్లో బొడ్డెమ్మ సంబురాల సందడి

గూడూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త

గ్రామాల్లో బతుకమ్మ పండుగ సందడి ప్రారంభమైంది. బతుకమ్మ పండుగ ప్రారంభ మయ్యే మహాలయ అమావాస్య (పితృ అమావాస్య)కు ముందు బొడ్డెమ్మ వేడుకలు నిర్వహించుకోవడం తెలంగాణ ప్రాంతంలో అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఈ వేడుక కూడా ప్రాంతావారం ప్రకారం తొమ్మిది రోజుల పాటు జరుపుకొని బొడ్డెమ్మలను నిమజ్జనం చేస్తారు. ఆ మరుసటి రోజు వచ్చే మహాలయ అమావాస్య



నుండి పెద్ద బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుంది. కాగా ఈ సంవత్సరం కూడా బొడ్డెమ్మ వేడుకల నిర్వహణ భాద్రపద బహుళ షష్టి (ఈనెల 5 గురువారం) నుండి ప్రారంభించవాలని చెప్పినప్పటికీ గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఈనెల 4 నుండే బొడ్డెమ్మ వేడుకలకు శ్రీకారం చుట్టారు. గూడూరులోని ఆలయాల్లో, మండలంలోని కొన్ని గ్రామాల్లో మహిళలు బొడ్డెమ్మ ఆడుతున్నారు. సాంప్రదాయ ప్రకారం ఓ పీటలాంటి గద్దెను తయారు చేసి దినిపై పూలతో అలంకరించిన బొడ్డెమ్మను ఏర్పాటు చేసి దాని చుట్టు తిరుగుతూ బొడ్డెమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు. రెండు రోజులుగా మండలంలోని పలు గ్రామాల్లో ఈ బొడ్డెమ్మ సందడి కొనసాగుతున్నది.

# సర్పంచ్ దంపతులకు ప్రజల అభినందన

గంగారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని కోమట్లగూడెం గ్రామ సర్పంచ్ గొగ్గెల సుగుణ -లక్ష్మయ్య దంపతులు ప్రజారోగ్యం దిశగా అందిస్తున్న సేవలను మండల ప్రజలు అభినందిస్తున్నారు. సామాజిక కార్యక్రమాల్లో ముందుండే కోదండరామాలయ కమిటీ ఆధ్వర్యంలో రోటరిక్లబ్ వారి సహకారంతో నిర్వహిస్తున్న అంబులెన్స్ సేవలను అత్యవసర సమయంలో ప్రజలకు అందించడంలో సర్పంచ్ దంపతులు ముందుండి కృషి చేస్తున్న తీరు ప్రజల మన్ననలను అందుకుంటున్నది. అంబులెన్స్ డ్రైవర్ హరికృష్ణ సహకారంతో రాత్రి పగలనకుండా అంబులెన్స్ సేవలు అందిస్తూ అనారోగ్య బాధితులకు, గర్భిణీలకు, ప్రమాద భాధితులకు అండగా ఉంటున్నారు. భాధితులు వారు కోరిన ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా సర్పంచ్ దంపతులు దగ్గరుండి మరీ తీసుకువెళుతున్నట్లు గ్రామస్తులు చెపుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందిస్తున్న కోదండరామ సేవా సమితి ప్రతినిధులతో పాటు సర్పంచ్ దంపతులను కూడా ప్రజలు అభినందిస్తున్నారు.

# బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా సంపత్

గూడూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త



గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా గూడూరు శివారు వద్దెరగూడెం గ్రామానికి చెందిన శివరాత్రి సంపత్ నియామకమయ్యారు. ఈమేరకు గూడూరు బ్లాక్ పరిధిలోని కేసముద్రం మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బ్లాక్ స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశంలో సంపత్ నియామకాన్ని ప్రకటించినట్లు బ్లాక్ అధ్యక్షుడు కత్తి స్వామి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడిగా, గూడూరు మేజర్ పంచాయతి ఉప సర్పంచ్‌గా కొనసాగుతున్న శివరాత్రి సంపత్‌కు తాజాగా ఈ భాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా బ్లాక్ కార్యదర్శిగా చంద్రమౌళిని నియమించినట్లు కూడా తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు సంపత్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పూజారి లక్ష్మణ్‌రావు మృతి దురదృష్టకరం

మేడారం, ప్రభాతవార్త :



మేడారానికి చెందిన సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన లక్ష్మణ్‌రావు అనారోగ్యంతో మృతిచెందడం దురదృష్టకరమని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గురువారం ఉదయం ఈ విషయం తెలియగానే మేడారాన్ని సందర్శించి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. లక్ష్మణ్‌రావు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. సమ్మక్క ప్రధాన పూజారిగా పనిచేస్తూ అనారోగ్యానికి గురి కావడం బాధాకరమన్నారు. ఏడాదికి ఒకరు సమ్మక్క పూజారులు మృతిచెందడం, మేడారాన్ని దుఃఖ సాగరంలో ముంచుతుందన్నారు. ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి పూజారులు అనారోగ్యానికి గురికాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పూజార్ల కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడిపోయారని, ప్రభుత్వం ఆదుకున్నట్లయితే కుటుంబ పోషకులు మృతిచెందకుండా ఉంటారని అన్నారు. అనారోగ్యంతో మృతిచెందడం వలన ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి కుటుంబ పోషణ కష్టంగా మారుతుందన్నారు. అంత్యక్రియలకు పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఎండోమెంట్ అధికారులు సందర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. సమ్మక్క ప్రధాన పూజారి లక్ష్మణ్‌రావు మృతితో మేడారం అంతా విషాధ ఛాయలు అలుముకున్నాయి. మేడారంలోని వీధి రోడ్లన్ని విసిగ్గ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జాలపు అనంతరెడ్డి, ఎనుగందుల బాపిరెడ్డి, పీరీల వెంకన్న, కొక్కెర వెంకటేశ్వర్లు, రెడ్డిగూడెం, కొత్తూరు, పడిగాపురం, ఎలుబాక గ్రామాల ప్రజలు వెంకటరామిరెడ్డి, పడిగాపురం గ్రామస్తుడు దోలెం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో పూజారి మృతి ..!

-సిద్దబోయిన లక్ష్మణ్ ఇంటి నుండి దేవత సామాగ్రి పయనం

-40 ఏండ్ల కాలంగా పెద్దపుల్లయ్యనే పెద్ద మనిషిగా వ్యవహారం

-పూజార్ల కుటుంబాలకు ప్రభుత్వ వైద్యం ఏది ..?

మేడారం, ప్రభాతవార్త :



భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న మేడారంలో సమ్మక్క ప్రధాన పూజారి మృతిచెందారు. ఉన్నట్టుండి అనారోగ్యానికి గురయ్యారు. సిద్దబోయిన లక్ష్మణరావు సమ్మక్క పూజారిలలో ఒకరుగా ఉంటున్నారు. ఇతని తండ్రి సిద్దబోయిన పెద్దపుల్లయ్య పెద్ద మనిషిగా పనిచేసేది. అందువల్ల ఇతని ఇంటి నుండే దేవత సామాగ్రిని తీసుకెళ్తుంటారు. మృతిని తండ్రి పెద్దమనిషి అయినందున వీళ్ల ఇంట్లోనే జాతరకు రెండు రోజులకు ముందుగా మామిడి తోరణాలు తయారు చేసి మహాజాతర రేపు అనగా ఒకరోజు ముందుగానే ఊరుకట్టుబడి చేస్తారు. ఆ కట్టుబడికి కావాల్సిన మామిడి తోరణం, తోరకాయ, ఒడిబియ్యం, దేవతకు చేసే దూప, దీప నైవేద్యం, డోలు వాయిద్యాలతో పూజారులు, గ్రామస్తులు సమ్మక్క ప్రధాన పూజారి ఇంటి నుండి ఊరిలోని ఆలయానికి వెళ్తారు.

-పూజార్లకు ప్రభుత్వ వైద్యం ..?

సమ్మక్క సారలమ్మ పూజారులు అనారోగ్యానికి గురైతే ప్రభుత్వం వైద్యం ఏది అని పలు గిరిజన ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్లు, పూజార్ల కుటుంబాలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. భక్తులకు సేవలందిస్తూ గద్దెలపై పనిచేసే పూజారులు అనారోగ్యానికి గురైతే తెలుసుకుని ఐటిడిఏ ద్వారా కానీ, ట్రైబల్ కమీషనర్‌లు మెరుగైన వైద్యం అందించుటకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

-చిన్నబోయిన చిలకలగుట్ట

సమ్మక్క దేవత కొలువైన చిలకలగుట్ట చిన్నబోయినట్లు అయ్యింది. ప్రధాన పూజారి లక్ష్మణ్‌రావు మృతిచెందడం తీరని లోటు ఉంటుందన్నారు. ఈ విషయం తెలుసుకుని కన్నెపెల్లి నుండి సారలమ్మ పూజారులు కాక సారయ్య, కాక కిరణ్, కాక శ్యాం, కాక అమృతలు బయ్యక్కపేట నుండి సమ్మక్క పుట్టింటి పూజారులు, చందా వంశస్తులు, దొడ్ల నుండి గోవిందరాజులు పూజారులు, కాక వంశస్తులు హాజరయ్యారు. లక్ష్మణ్‌రావు అంత్యక్రియలకు హాజరై ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. లక్ష్మణ్‌రావు అకాల మరణం బాధాకరమని అన్నారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అంత్యక్రియల్లో సమ్మక్క పూజారులు సమ్మక్క ఆలయ అర్చక సంఘం కార్యదర్శి సిద్దబోయిన అరుణ్, సిద్దబోయిన అనిల్‌కుమార్ మునేందర్, కొక్కెర కృష్ణ, సమ్మయ్య, సిద్దబోయిన స్వామి, వసంతరావు, సురేందర్, పెద్ద సమ్మయ్య, పాపారావు, దశరథం, జనార్ధన్, భుజంగరావు, ధనుంజయ, చిన్నసమ్మక్క గ్రామస్తులు,ఎండోమెంట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిసిరోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

కేసముద్రం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనం వరకు మంజూరైన సిసిరోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ భట్టు శ్రీనివాస్ గురువారం ఆ సంఘ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పద్మశాలి సంఘ భాధ్యులు కోరిందే తడవుగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు తన నిధుల నుండి సిసిరోడ్డు మంజూరు చేసారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని సమాజిక వర్గాల సంక్షేమం, అభివృద్ది కొరకు కృషి చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా పద్మ శాలి సంఘం మండల అధ్యక్షుడు సామల సర్వయ్య మాట్లాడుతూ సిసి రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్సీ రవీందర్‌రావు, పనులు ప్రారంభించిన సర్పంచ్ భట్టు శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు దాసరి శ్రీనివాస్, శ్రీనివాస్, చిట్యాల వీరన్న, రుద్ర శ్రీకాంత్, మిదతనపల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌పార్టీ ప్రజలకు చేసిందేమీలేదు

కేసముద్రం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్‌పార్టీ ప్రభుత్వం చేసిందేమీలేదని, ఈ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ప్రజలను మరోమారు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నదని గూడూరు, మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, యెదల్ల యాదవరెడ్డిలు ఆరోపించారు. కేసముద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల వేళ కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను బిఆర్ఎస్‌పార్టీ ప్రలోభాలకు గురిచేస్తూ వారిని పార్టీ మార్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని, వారికి ప్రజల చేతుల్లో భంగపాటు తప్పదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కార్యకర్తలందరు సైనికుల్లాగా పని చేయాలన్నారు. పార్టీ ఇటీవల ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. గృహలక్ష్మీ, దళితబంధు పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం హడావిడిగా అమలు చేస్తున్న తీరును, అనర్హులకు వాటిని అంటగడుతున్న తీరును ప్రజలకు వివరించాలన్నారు. అనర్హుల ఎంపికపై కాంగ్రెస్‌పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, నాయకులు ద్రసునాయక్, అంబటి మహేందర్‌రెడ్డి, సూనావత్ రాధ, రావుల మురళి, గూడూరు, ఇనుగుర్తి మండలాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కేసీఆర్

మరిపెడ, అక్టోబర్05, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులకు అండగా సిఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అవి క్షేత్రస్థాయిలో అమలుపరుచడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందువరుసలో ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ , మహబూబాబాద్ ఎంపి మాలోతు కవితలు అన్నారు. గురువారం మున్సిపాలిటికేంద్రంలోని ఆడిటోరియంలో గృహలక్ష్మి పథకం లబ్దిదారులకు పత్రాలు మంజూరి, కేసిఆర్ క్రికెట్ కిట్‌లు, హౌసింగ్‌బోర్డు కాలనీ నుండి అబ్బాయిపాలెం గ్రామానికి బిటిరోడ్డు, రాపురంర గ్రామంలో సిసిరోడ్లు, తానంచర్ల గ్రామంలో సిసిరోడ్లు, బోడతండా నుండి వీరారం గ్రామానికి బిటిరోడ్డులను సుమారు రూ.9.75లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆడపడుచులు ఆత్మగౌరవంతో బతుకమ్మ పండుగను నిర్వహించుకునేందుకు బతు కమ్మ చీరెలకు సుమారు 354కోట్లు వెచ్చించి చేనేత కార్మికులతో చేయించి 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డ లందరికి పంపిణీ చేస్తున్నా మన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి పట్టంకట్టి సిఎం కేసీఆర్‌ను మూడవ సారి సిఎంని చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర కుమారి, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్, గాదె అశోక్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి పెద్ది సుదర్శన్ రెడ్డిని ఆశీర్వదించండి

**-ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్ రెడ్డి**

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపొంది నర్సంపేట నియోజకవర్గాన్ని ఎంతో అబివృద్ధి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మరోసారి గెలుపించుకోవాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మార్కెట్ యార్డులో మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు, బతుకమ్మ చీరెలు, యువతకు స్పోర్ట్స్ కిట్లు, మహిళా సంఘాలకు శాశ్వత భవనాల మంజూరు పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సన్నిహితుడని ఆయన హైదరాబాద్‌కు వచ్చిందంటే ప్రజల కోసం ఎదో ఒక పథకాన్ని మంజూరు చేయించుకొని వచ్చేవాడన్నారు. వ్యక్తిగత పనుల కంటే నియోజకవర్గ అభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తాడన్నారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన పెద్దిని మరోసారి గెలిపించుకుంటే మంత్రి అవుతారని మహిళలందరూ పెద్దికి ఓటు వేయాలన్నారు. ఈ సందర్భంగా నెక్కొండ మండలంలో ఇటీవల ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 500ల మందికి కుట్టు మిషన్లు అందజేశారు. నియోజకవర్గంలో 100 శాతం మహిళా సంఘాలకు శాశ్వత భవనాల మంజూరు పత్రాన్ని అందజేశారు, దసరా పండుగను పురష్కరించుకొని బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. నియోజకవర్గం లోని 197 గ్రామాల యువతకు అన్ని రకాల ఆటవస్తువుల కిట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా పెద్ది సుదర్శన్ రెడ్డి ఆఫిషియల్ ప్రోగ్రామ్స్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రారంభించారు. నియోజకవర్గంలోని 317 మంది ఆడపడుచులకు కళ్యాణి లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

హన్మకొండ,ప్రభాతవార్త

అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేసి మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారంజిల్లా ఉన్నత అధికారులతో బాలసముద్రం మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారులకు పలు సూచనలు చేశారు. కేటీఆర్ పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్న ప్రారంభోత్సవాలు, శంకుస్ధాపనలు పనుల వివరాలను ఇతర సమాచారాన్ని అధికారులకు తెలిపారు. అనంతరం ఆర్‌అండ్‌బి గెస్ట హౌస్ సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. తర్వాత గ్రీయచారి మైదానంలో కేటీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. పార్టీ శ్రేణులకు విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, జిల్లా ఉన్నత అధికారులు ఉన్నారు.



## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బదిలీ

భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ దనసరి శ్రీరాంను బదిలీ చేస్తూ ఉత్తర్వులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయన స్ధానంలో వరంగల్ డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓగా పనిచేస్తున్న డాక్టర్ మదుసూదన్‌కు ప్రమోషన్ కల్పించి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నియమించారు. మంచిర్యాల డిఎంఅండ్‌హెచ్‌ఓగా నియమించబడిన డాక్టర్ దనసరి శ్రీరాం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వర్క్ ఆర్డర్‌పై గత రెండేళ్ల నుండి విధులు నిర్వహిస్తున్నారు. రెండేళ్ల కాలంలో డిఎంఅండ్‌హెచ్‌ఓపై పలు అవినీతి ఆరోపణలు వచ్చాయి. జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల పట్ల అనుచితంగా వ్యవహరించటంతో పాటు చీటికిమాటికి కలెక్టర్‌కు కింది స్ధాయి ఉద్యోగులపై పిర్యాదు చేయటం వివాదంగా మారింది. అంతేకాకుండా జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖలో పలు దఫాలుగా చేపట్టిన ఉద్యోగ నియామకాల విషయంలో డిఎంఅండ్‌హెచ్‌ఓపై పలుమార్లు నిరుద్యోగులు పిర్యాదు చేయటం జరిగింది. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ నిద్రావస్ధలో ఉండేందుకు ప్రధానంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ ప్రధాన కారణమనే ఆరోపణలు రావటం జరిగింది. వర్క్ ఆర్డర్‌ల పేరుతో అక్రమాలకు పాల్పడినట్లు ఆ శాఖ ఉన్నతాధికారులకు సైతం పిర్యాదులు అందినట్లు సమాచారం. అదే విధంగా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పలువురు అధికారుల పట్ల అనుచితంగా వ్యవహరించటంతో యూనియన్ సైతం కలెక్టర్‌కు పిర్యాదు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. 27 మాసాల పాటు వర్క్ ఆర్డర్ పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన పలు ఆరోగ్య శాఖకు వచ్చిన నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు రావటంతో పాటు ఉన్నతాధికారులకు పిర్యాదు అందటంతో బదిలీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. డాక్టర్ దనసరి శ్రీరాంను తిరిగి మంచిర్యాలకు బదిలీ చేస్తారా లేక మరో చోటికి బదిలీ చేస్తారా అనే విషయం సస్పెన్స్‌గా మారింది.

## ఓటరు తుది జాబితాలో అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా తెలపాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏఆర్‌వో మహేందర్‌జీ**

హన్మకొండ,ప్రభాతవార్త



కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటరు జాబితాపైన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో అసిస్టెంట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు తుది జాబితాను క్షణ్ణంగా పరిశీలించి మార్పులు చేర్పులు ఉంటే లిఖిత పూర్వకంగా తెలియజేయాలన్నారు. విఐపి, వివిఐపిసంబందించిన ఓటు వివరాలు ఉన్నాయా లేదా అని పరిశీలించాలని అసిస్టెంట్ కలెక్టర్ రాజీకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. డెత్ డూప్లికెట్‌కి తదితర వాటికి సంబందించిన ఏఎస్‌డి లిస్ట్ పోలీంగ్ ముందు రోజు ఇస్తామని అన్నారు. నామినేషన్ల చివరి తేదీ వరకు కూడా ఓటరు జాబితాలో ఓటు నమోదు చేసుకోవాలన్నారు. కార యక్రమంలో డిఆర్‌వో గణేష్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రసాద్, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నుడి శ్రీనివాస్‌రావు, బిజెపి నుండి అమరేందర్‌రెడ్డి, సిపిఎం నుండి ప్రభాకర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ ప్రసాద్, సిపిఐ వెంకట్, ఎంఐఎం ఫజుల్లా, బిఎస్‌పి మని, టిడిపి లక్ష్మణ ్, వైఎస్‌ఆర్‌సిపి రజనీకాంత్ పాల్గొన్నారు.

## మున్సిపల్,రెవెన్యూ అధికారులతో కేటీఆర్ పర్యటనపై సమీక్ష

హన్మకొండ,ప్రభాతవార్త



ఈ నెల ఆరువ తేదీన వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ది పనుల శంకుస్ధాపన, ప్రారంభోత్సవానికి వస్తున్న మంత్రి కేటీఆర్ పర్యటన కార్యక్రమంపై కుడా కార్యాలయంలో మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశ ం నిర్వహించారు. ఈ సందర్భ ంగా అధికారులకు సూచనలు చేసి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. కార యక్రమంలో జిడబ్ల్యూఎంసి కమిషనర్ రిజ్వాన్‌బాషాషేక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు బిటిరోడ్లకు శంకుస్ధాపనలు ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఇనుగుర్తి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో పలు బిటిరోడ్లను స్థానిక ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రారంభించారు. కార్యకర్తలు బైక్ ర్యాలీ, బతుకమ్మలతో ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఘన స్వాగతం ఫలుకగా, ఊరేగింపుగా వచ్చి దాదాపు రూ.8 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్ధాపనలు చేశారు. తారసింగ్ తండాలో సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేసి గ్రామపంచాయతీ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం యువకులకు క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....తండాలను గూడెంలను గ్రామపంచాతీలుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. 75సంవత్సరాలు ఏలిన పాలకులు చేయని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి కేసిఆర్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, జడ్పిటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ నీలం సుహాసిని దుర్గేష్, పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, మాదరపు సత్యనారాయణ, వర్కింగ్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు బేతుమల్ల చంద్రయ్య, ఎంపిటీసి పింగిలి రజిత శ్రీనివాస్, తహశీల్దార్ సూర్యనారాయణ, గ్రామశాఖ కార్యదర్శి గండు నాగన్న, సర్పంచ్‌లు శోభన్, రామన్న నాయక్, అరుణ హరిచంద్ తదితరులు పాల్గొన్నారు.